సంపుటి : 18
సంచిక : 150
Vol : 18
Issue : 150

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్




# పీపుల్స్ డైరీ


సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, ఆదివారం 9 ఆగస్టు 2026
Warangal, Sunday 9 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts




## సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవాలి

- ప్రతి తరానికి కొత్త సమస్యలు ముందుంటాయి
- భవిష్యత్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పలేం
- యువత అన్ని రంగాల్లో స్వయంసమృద్ధి సాధించాలి
- యువతకు మోడీ కీలక సూచనలు

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి బయటకు వచ్చే యువ మేధావుల నిర్ణయాలే రేపటి భారత భవిష్యత్తును దిశా నిర్దేశం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఐఐటీ 57వ కాన్వొకేషన్ కి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని, విద్యార్థులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్న తరుణంలో, ఐఐటీ ప్రయాణంలో తోడ్పడిన అధ్యాపకులను, తోటి సిబ్బందిని ఎప్పటికీ మరచిపోకూడదని పిలుపునిచ్చారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్‌తో పాటు ఇతర ప్రతిష్టాత్మక పురస్కారాలను ఆయన స్వయంగా అంద జేశారు. పతకాలు సాధించిన వారిలో బాలికల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటే బాగుండేదని, రాబోయే రోజుల్లో మహిళా శక్తి మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

క్యాంపస్ నుంచి బయటకు అడుగుపెడుతున్న వేళ ప్రతి విద్యార్థి మనసులో భవిష్యత్తుపై రకరకాల ఆలోచనలు, కొంత ఆందోళన ఉంటాయని ప్రధాని గుర్తుచేశారు. కొందరు మొదటి జీతం కోసం, మరికొందరు (మిగతా 2లో...)

## పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ షురూ



### వారికి నో పింఛన్... మార్గదర్శకాలు ఇవే

- పరిగణలోకి వార్షిక ఆదాయం, వ్యవసాయ భూములు...
- దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శనివారం నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించింది.

కొత్త పింఛన్ల మంజూరులో ప్రభుత్వం పలు వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులతో పాటు ఫైలేరియా బాధితులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డయాలసిస్ బాధితులు, దివ్యాంగుల కేటగిరీలో థలసీమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా బాధితులు కూడా పింఛన్లకు ప్రాధాన్య క్రమంలో పరిగణనలోకి వస్తారు. (మిగతా 2లో...)



ఈ-20 పెట్రోల్ వ్యవహారంపై రాహుల్ ఫైర్

కేంద్రంపై అసంతృప్తి... వీడియో రిలీజ్

లక్షల్లో వ్యూస్-ఫుల్ వైరల్

## కేంద్రం మెడలు వంచుతాం..

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** దేశంలో వాహనదారులను ఇథనాల్ వ్యవహారం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని 20 శాతానికి (ఈ-20) పెంచడం వల్ల పాత వాహనాల మైలేజ్ తగ్గుతోంది. ఇంజిన్ దెబ్బతింటోంది. ఈ అంశంపై దేశవ్యాప్త పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఇథనాల్ బ్లెండింగ్ వెనుక భారీ ఎత్తున అవినీతి జరుగుతోందంటూ కాంగ్రెస్ మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా దీనిపై గళం ఎత్తింది కూడా. ఈ అక్రమాలపై త్వరలోనే ప్రజలతో కలిసి పోరాటం చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది కాంగ్రెస్.

దీనిపై రాహుల్ గాంధీ ఓ వీడియోను తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై పోస్ట్ చేశారు. తన ఇంటి ఆవరణలో ఓ కారు పక్కన నిల్చుని ఈ వీడియోను చిత్రీకరించారు. (మిగతా 2లో...)



## సర్వేకు వక్ఫ్‌బోర్డు సై

- ఖమ్మం హైవే ప్రాంతంలో వక్ఫ్ బోర్డు భూముల వ్యవహారం
- సమాయత్తం అవుతున్న సంబంధిత అధికారులు
- ప్రభుత్వ అధికార యంత్రాంగంతో సర్వే నిర్వహణ
- 17 ఎకరాల 5 గుంటల భూమిని స్వాధీన పరుచుకునేనా..?
- పీపుల్స్‌డైరీ వరుస కథనాలకు స్పందన

**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్ :** గత కొన్ని రోజులుగా వరంగల్ ఖమ్మం హైవే తాళ్ళ పద్మావతి కళాశాల ప్రాంతంలో కొన్ని సర్వే నంబర్ భూములు వక్ఫ్ బోర్డువని పీపుల్స్ డైరీ పత్రికలో వస్తున్న కథనాలకు అధికార యంత్రాంగం సర్వే నిర్వహించటానికి సమాయత్తం అయింది. సంబంధిత అధికారులు వక్ఫ్ బోర్డు సిబ్బందితో కలిసి సర్వే నిర్వహణకు సిద్ధం అయినట్టు సమాచారం. కొందరు ముస్లిం పెద్దలు ప్రజావాణిలో సైతం ఇచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించినట్టు, సంబంధిత మైనారిటీ పెద్దలకు అధికారులు ఫోన్ చేసి సర్వే నిర్వహిస్తున్నామని (మిగతా 2లో...)

పీపుల్స్ డైరీ ఎఫెక్ట్

## ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన పెరుమాండ్ల రామకృష్ణ

- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- కేసీ వేణుగోపాల్ తోనూ సమావేశం అయిన రామకృష్ణ

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టాన పెద్దలకు పార్టీ సీనియర్ నేత పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిసారు. అనంతరం పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తో రామకృష్ణ సమావేశం అయ్యారు. అధిష్టాన పెద్దలతో భేటిలో... కాంగ్రెస్ కార్యకర్తగా, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరంగల్ నియోజక వర్గం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేస్తోన్న పనిని వివరించారు. పలు రాష్ట్రాల లో ఎన్నికల అబ్జర్వర్‌గా పని చేశారు. ఎస్సీ వర్గానికి చెందిన తన కుటుంబం... తాత, తండ్రి సైతం కాంగ్రెస్ పార్టీగా విధేయుడిగా ఉన్నట్లు తెలిపారు. ఎన్ఎస్‌యూఐలో సామన్య కార్యకర్తగా మొదలైన తన జీవితం... దాదాపు రెండు దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతుందని అగ్రనేతల దృష్టికి తీసుకెళ్లారు. విదేశాల్లో డాక్టర్ చదువులు చదివినా... స్వరాష్ట్ర ప్రజలకు సేవల చేయాలన్నదే (మిగతా 2లో...)





## పోటెత్తిన నిరుద్యోగులు..

- హైడ్రాలో 150 పోస్టులకు ఈవెంట్స్
- వేలాదిగా తరలివచ్చిన యువత
- సరూర్ నగర్ స్టేడియం వద్ద తొక్కిసలాట
- కొద్దిసేపు గందరగోళ పరిస్థితులు

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం చదువులను పూర్తిచేసుకుని ఉద్యోగాల వేటలో పడుతున్న నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఎంత నిరుద్యోగం ఉందో, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎంతగా ఎదురుచూస్తున్నారో హైడ్రాలో ఉద్యోగాల కోసం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వద్దకు వచ్చిన నిరుద్యోగులను చూస్తే అర్థమవుతుంది.

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 150ఉద్యోగాలను భర్తీ చేయడం (మిగతా 2లో...)

## ఫోన్‌పే హామీ...

- యూపీఐ సేవలు ఎప్పటిలాగే ఉచితం
- అదనపు చార్జీల ప్రచారానికి ఎట్టకేలకు తెర



# సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



(మొదటి పేజీ తరువాయి)

సరికొత్త నగరాల్లో ప్రయాణం కోసం, ఇంకొందరు తమ సొంత స్టార్టప్ కలల కోసం ఎదురుచూస్తుంటారని చెప్పారు. లక్ష్యాలు వేరైనా ప్రతి ఒక్కరిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందనే ఉత్సాహం సమానంగా ఉంటుందన్నారు. ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలన్నారు. బాధ్యతలు పెరిగేకొద్దీ గతం వైపు చూసుకుంటే ఈ క్యాంపస్ జ్ఞాపకాలే కొత్త శక్తిని ఇస్తాయని, అందుకే విద్యాబుద్ధులు నేర్పిన ప్రొఫెసర్లకు, అడుగడుగునా సహకరించిన నాన్-టీచింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకోవాలని సూచించారు.

ప్రపంచ దేశాల మధ్య అధికార సమీకరణలు ఇప్పుడు సాంకేతిక పురోగతి ఆధారంగానే మారిపోతున్నాయని మోదీ అభిప్రాయపడ్డారు. రాబోయే 20–30 ఏళ్లలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరని, నిరంతరం నేర్చుకునే తత్వమే విజయాన్ని అందిస్తుందన్నారు. ప్రతి తరం ముందు కొన్ని సవాళ్లు ఉంటాయని, భారత్ దృఢంగా నిలబడాలంటే ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో సంపూర్ణ స్వయం సమృద్ధి సాధించక తప్పదన్నారు. చిప్స్ తయారీ నుంచి నౌకల నిర్మాణం వరకు అన్నీ మన దేశంలోనే, మన యువత చేతుల మీదుగానే జరగాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రోన్ టెక్నాలజీలో మన యువత సృష్టిస్తున్న అద్భుతాలను ఈ సందర్భంగా కొనియాడారు.

పరిశోధనలకు లక్ష కోట్ల నిధులు దేశంలో సైన్స్, రీసెర్చ్‌లను పరుగులు పెట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తెచ్చిందని ప్రధాని పునరుద్ఘాటించారు. పరిశోధన విభాగానికి రూ.1 లక్ష కోట్లకు పైగా నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, పీఎం రీసెర్చ్ ఫెలో షిప్‌లు ప్రతిభావంతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' పథకం ద్వారా ప్రపంచస్థాయి పరిశోధనా పత్రాలు, జర్నల్స్ నేడు దేశంలోని చిన్న చిన్న పట్టణాల్లోని విద్యార్థులకు కూడా ఉచితంగా అందుబాటులోకి వచ్చాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు.

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...





(మొదటి పేజీ తరువాయి)

తన కోరిక అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు తాను సైతం పోలీస్ కేసుల పాలై ఇంకా కోర్ట్‌ల చుట్టూ తిరుగుతున్నట్టు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను విసృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున యువతలో ఆశలు చిగురించాయని, తాజాగా జన్ జీ కోసం రాహుల్ చేస్తోన్న పోరాటాలు రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ వైపు నడిపిస్తున్నాయన్నారు. ఈ దిశలో దశాబ్ధానికి పైగా పార్టీ కోసం శ్రమిస్తోన్న తనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వంలో భాగమయ్యే కార్పోరేషన్ చైర్మన్ పదవి లో నైనా ప్రజలకు మరింత చేరువవుతానని తెలిపారు. పార్టీలో తన సేవల్ని గుర్తించి... మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తన పేరు కార్పోరేషన్ చైర్మన్ పదవికి 30 ముప్పై లేఖలు సిఫారసు చేశారని వినతిపత్రాన్ని అందజేశారు. హైకమాండ్ నేతలో సమావేశం తర్వాత పార్టీ హెడ్ ఆఫీస్ ఏఐసీసీలో రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. సామాన్య కార్యకర్తలు సైతం అగ్రనాయకత్వాన్ని కలుసుకొని తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ లో ఉంటుందన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనమని, అలాంటి పార్టీలో కార్యకర్తగా కొనసాగుతున్నందుకు గర్వ పడుతున్నట్లు చెప్పారు. ఒక దళిత బిడ్డగా... రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు న్యాయం జరిగేలలా అంకితభావంతో పని చేస్తోన్నట్లు చెప్పారు.

# సర్వేకు వక్ఫ్‌బోర్డు సై

(మొదటి పేజీ తరువాయి)

చెప్పటంతో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి గుండెల్లో గుబులు మొదలైనట్టు తెలుస్తోంది. అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి అమ్మకాలు జరిపి బిల్డర్ అవతారమెత్తి భవనాలు నిర్మించిన వారు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇదంతా ఒకెత్తయితే గత కొన్నేండ్ల క్రితమే వక్ఫ్ బోర్డు భూమి అని తెలిసినప్పటికీ అధికారులు 17 ఎకరాల 5 గుంటల స్థలాన్ని అక్రమంగా పట్టా భూమిగా చూపించి ఏకంగా రిజిస్ట్రేషన్ చేయటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భూ పట్టా మార్పిడిలో భారీ ఎత్తున నగదు చేతులు మారినట్టు విశ్వసనీయ సమాచారం. ఇక ఆ అధికారులపై సైతం చర్యలు తీసుకుంటారా లేక నిమ్మకుండి పోతారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఏది ఏమైనప్పటికీ పీపుల్స్‌డైరీ కథనాలకు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవటానికి ముందుకు రావటంతో మైనారిటీ పెద్దలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్రం మెడలు వంచుతాం...

(మొదటి పేజీ తరువాయి)

ఈ20 అంశాన్ని ప్రస్తావించారు. సాధారణంగా ఏదైనా వ్యవహారంలో మోసం జరిగితే దాల్ మే కుచ్ కాలా హై అని అంటుంటామని, ఈ ఈ20 పెట్రోల్ వ్యవహారం దీనికి పూర్తిగా భిన్నంగా ఉందని, ఇక్కడ వ్యవస్థ మొత్తం అవినీతిమయమైందని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ పెద్దలు మాత్రమే లబ్ధి పొందుతుంటే, సామాన్య ప్రజలు మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మెడలు వంచేంత వరకూ దీనిపై పోరాటం సాగిస్తూనే ఉంటామని తేల్చి చెప్పారు. భారీ ఎత్తున ప్రజా పోరాటాలు చేసేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకున్నామని పేర్కొన్నారు. దీని నుంచి కేంద్రం వెనక్కి తగ్గేంత వరకూ వదలబోమని అన్నారు.

ఈ వీడియోకు లక్షల్లో వ్యూస్ రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఫేస్ బుక్ లో 10,00,000మందికి పైగా యూజర్లు ఈ వీడియోను చూశారు. రియాక్ట్ అయ్యారు. 28,000 వరకు వేర్వేరు ఎమోజీలతో తమ స్పందన తెలియజేశారు. 28,000 వరకు కామెంట్స్ పోస్ట్ అయ్యాయి. అదే స్థాయిలో ఈ వీడియోను షేర్ చేశారు నెటిజన్లు. ఇదే వీడియోను ట్విట్టర్ లో 64,00,000 వ్యూస్ లభించాయి. 18,000 మంది ట్విట్టరెటీలు దీన్ని రీపోస్ట్ చేశారు. ఇది.. ఇథనాల్ పై గానీ, కేంద్ర ప్రభుత్వంపై గానీ నెలకొన్న అసంతృప్తికి అద్దం పట్టినట్టయింది.

# పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ షురూ...

(మొదటి పేజీ తరువాయి)

చేయూత పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తులకు ఎలాంటి చివరి తేదీని నిర్ణయించలేదు. అర్హత ఉన్న వారు నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆదాయ పరిమితి ఎంత?**

గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలలోపు ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు ఉన్నవారు అర్హులుగా పరిగణిస్తారు. ఈ పరిమితికి మించి ఆదాయం ఉన్న కుటుంబాలు పింఛన్‌కు అనర్హులు.

అలాగే మూడు ఎకరాలకు మించి మాగాణి భూమి లేదా 7.5 ఎకరాలకు మించి మెట్ట భూమి ఉన్నవారిని కూడా అర్హులుగా పరిగణించరు.

**వీరికి పింఛన్ వర్తించదు..**

ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో పాటు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు అనర్హులుగా ఉంటారు. డాక్టర్లు, కాంట్రాక్టర్లు, ఇతర వృత్తి నిపుణులు కూడా పింఛన్‌కు అర్హులు కారు.

ఆయిల్ మిల్లులు, రైస్ మిల్లులు, పెట్రోల్ పంపులు, రిగ్‌ల యజమానులు, వారి తల్లిదండ్రులకు కూడా చేయూత పింఛన్ వర్తించదు. ఇప్పటికే ప్రభుత్వ పింఛన్ లేదా స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ పొందుతున్నవారిని కూడా కొత్త పింఛన్‌కు అనర్హులుగా పరిగణిస్తారు. నాలుగు చక్రాల వాహనం లేదా భారీ వాహనం ఉన్నవారికీ పింఛన్ మంజూరు చేయరు.

**ఇప్పటికే దరఖాస్తు చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు**

గతంలో చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే తమ దరఖాస్తు రికార్డులో ఉందా లేదా అన్న విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు లేదా వార్డు అధికారుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించింది.

**కొత్తగా దరఖాస్తు చేసుకోవాలంటే..**

కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు చేయూత వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. వివరాలను పూర్తిచేసిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులకు లేదా మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలి.

పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు లేదా పురపాలక కమిషనర్లకు దరఖాస్తులను అందజేయాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హత ఉన్న వారికి ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కొత్త పింఛన్లు మంజూరు చేయనుంది.

# వడుప్సా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ



**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** వడుప్సా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నాగార్జున ప్రైమ్ స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ప్రైమరీ టీచర్స్, హైస్కూల్ టీచర్స్ కి వేరు వేరు సబ్జెక్ట్ (తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మాథ్స్, ఫిజికల్ సైన్స్, బయోలజికల్ సైన్స్, సోషల్ సైన్స్ ) ఎక్స్ పర్ట్ స్టేట్ సబ్జెక్ట్ రిసోర్స్ ఫర్సన్స్‌లతో శిక్షణ ఇవ్వటం జరిగింది. ఇందులో 1వ నుండి 5వ. తరగతుల వరకు ప్రత్యేకంగా టీచింగ్ ఎబిలిటీస్ ఇంప్రుమెంట్ చేయడం, క్లాస్ రూమ్ లో ఏఐ టెక్నాలజీ వినియోగించడం, టెక్నాలజీ వినియోగిస్తు పిల్లలకు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎబిలిటీస్ ఇంప్రుమెంట్ కలిగే విధంగా టీచింగ్ ఎలా చేయాలో తెలియజేస్తు 6 నుండి 10వ తరగతి వరకు సబ్జెక్ట్‌ల వారిగా బ్లూ ప్రింట్ టెక్నాలజీ ఉపయోగించి టీచింగ్ చేసే విధానాన్ని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నిస్సా వైస్ ప్రెసిడెంట్ జే.ఎస్.పరంజ్యోతి, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి వడుప్సా వరంగల్ జిల్లా టి.జ్ఞానేశ్వర్ సింగ్, ఏ.సతీష్ కోశాధికారి వడుప్సా వరంగల్ జిల్లా వడుప్సా వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు కోడం శ్రీధర్, వడుప్సా వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బిల్లరవి, జిల్లా అకాడమీ కన్వినర్ ఎమ్.రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు యం.రవి, సహాయకోశాధికారి కే. కవిత, జిల్లా స్పోర్ట్స్ కన్వినర్ యం. సతీష్, వరంగల్ జోన్ అధ్యక్షులు డి.సతీష్ మూర్తి, వరంగల్ జోన్ కార్యదర్శి కె. మోహన్, వరంగల్ జోన్ కోశాధికారి బి.చక్రపాణి, వి. గోవిందరాజులు, కే.రవి, వి.ప్రసాద్, వి.శ్రీనివాస్, కె.వేణుగోపాల్, కే.శ్రీను, డి.పవన్, ఆర్.భాస్కర్, ఆర్.రవి, వై.విద్యాసాగర్, వై.రాజేందర్, ఎస్.సుధాకర్, కే.చంద్రారెడ్డి, ఎల్. రమేష్, బి.అనీల్, బి.గౌరీశంకర్, కరస్పాండెంట్ లతో పాటు 350 మంది ప్రైమరీ టీచర్స్, 220 మంది హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫోన్‌పే హామీ..

**యూపీఐ సేవలు ఎప్పటిలాగే ఉచితం**

**అదనపు చార్జీల ప్రచారానికి ఎట్టకేలకు తెర**

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** యూపీఐ చెల్లింపులపై సేవారూపంలో అదనపు ఛార్జీలు పడతాయేమోనని గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. డిజిటల్ లావాదేవీలు జరిపే సామాన్య వినియోగదారులకు రూపాయి కూడా ఖర్చు పెరగదని, టీ నుంచి వేల రూపాయల కొనుగోళ్ల వరకు యూపీఐ సేవలు ఎప్పటిలాగే పూర్తి ఉచితంగానే అందుబాటులో ఉంటాయని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ తేల్చిచెప్పారు. లోక్‌సభలో కొత్త పన్నుల సవరణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత సర్వీస్ ఛార్జీలపై వ్యాపించిన గందరగోళాన్ని పటాపంచలు చేస్తూ, సామాన్యులకు ఎలాంటి భయం అక్కర్లేదని ఆయన స్పష్టమైన గ్యారెంటీ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నిబంధనల ప్రకారం.. రూ. 2,000 కంటే ఎక్కువ మొత్తంలో జరిగే కొన్ని నిర్దిష్ట వ్యాపార లావాదేవీలపై మాత్రమే 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' విధించే ప్రతిపాదన ఉంది. ఇది 0.25 శాతం నుంచి 0.4 శాతం వరకు ఉండే అవకాశం ఉందే తప్ప, సాధారణ పౌరులు ఒకరికొకరు పంపుకునే డిజిటల్ లావాదేవీలకు దీనికి ఎలాంటి సంబంధం లేదు. ఈ ప్రతిపాదిత రుసుము పూర్తిగా వ్యాపారులు మరియు పేమెంట్ యాప్స్ నిర్వాహక సంస్థల మధ్య జరిగే వ్యాపార ఒప్పందాలకు మాత్రమే పరిమితం. కాబట్టి వినియోగదారులు కట్టే బిల్లులపై దీని ప్రభావం నేరుగా పడదని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సైతం అధికారికంగా ప్రకటించింది.

# అదనపు భారంతో సతమతం

- 16 పంచాయతీలకు 9 మంది కార్యదర్శులే..
- కరకగూడెం మండలంలో రెండు మూడు పంచాయతీల బాధ్యతలు..
- సేవల్లో జాప్యం




**కరకగూడెం, ఆగస్టు 08 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు కేవలం 9 మంది పంచాయతీ కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 7 పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిపాలనపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఖాళీల కారణంగా ఒక్కో కార్యదర్శి 2 నుంచి 3 పంచాయతీలకు ఇన్‌చార్జ్‌గా పనిచేయాల్సి వస్తోంది. రికార్డుల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు, గ్రామసభలు, బిల్లులు, జియో ట్యాగింగ్ వంటి అన్ని పనులను ఒకే వ్యక్తి చూసుకోవాల్సి రావడంతో కార్యదర్శులు తీవ్ర పని భారంతో ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రజలకు తీవ్ర అసౌకర్యం**

అదనపు బాధ్యతల కారణంగా పంచాయతీ ఆఫీస్‌కు వెళ్లినా సెక్రటరీ అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వివిధ ఇంటి పనుల కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందిస్తూ, ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుకు తీవ్ర ఇబ్బందులు తప్పవని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నియామకాలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని కరకగూడెం మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై స్థానిక ఎంపీడీఓకు చరవాణి ద్వారా ప్రయత్నం చేయగా కాల్ లిఫ్ట్ చేయడం లేదు.

# యాదవుల అభివృద్ధికి కృషి

**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్ అన్నారు. శనివారం అండర్ రైల్వే గేట్ ఆర్‌టీఏ జంక్షన్ 43వ డివిజన్‌కు చెందిన యాదవులు ఆయనను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఒక యాదవ సోదరున్ని గుర్తించి పదవి అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మానం కార్యక్రమంలో గణేష్ నగర్, సాయి నగర్, టీచర్స్ కాలనీ, వినాయక కాలనీ, శ్రీ రామచంద్ర కాలనీ, శేషాద్రి హిల్స్ కాలనీలకు చెందిన యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ యాదవ సంఘము కమిటీ సభ్యులు రాధాకిషన్,మల్లికార్జున్,కొమురయ్య,లక్ష్మన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పోటెత్తిన నిరుద్యోగులు....

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఆగస్టు 8, 9తేదీలలో నేరుగా ఫిజికల్ టెస్టులు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 100 డీఆర్ఎఫ్ అసిస్టెంట్, 50 హెవీ వెహికల్ డ్రైవర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అయితే 150 ఉద్యోగాల కోసం ఊహించని విధంగా యువత సరూర్నగర్ ఇండోర్ స్టేడియం వద్ద పోటెత్తారు. శనివారం ఉదయం నుంచి అభ్యర్థులు స్టేడియం వద్దకు చేరుకోవడంతో ఆ పరిసరాలలో రద్దీ నెలకొంది. సమయం గడుస్తున్నకొద్దీ ఉద్యోగార్దుల సంఖ్య పెరగడంతో వారిని కంట్రోల్ చేయడం కష్టంగా మారింది. ఉద్యోగార్థులు పెద్దసంఖ్యలో క్యూలైన్లో నిలబడి దరఖాస్తు ప్రక్రియ కోసం వేచి చూస్తున్నారు. అయితే అక్కడికి వచ్చిన భారీ నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని కొందరు ఈ పోస్టుల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన అభ్యర్థులు ఏర్పాట్ల పైన అసహనం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు రావడంతో అక్కడ తోపులాట జరుగుతుంది. దీంతో పోలీసులు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తమయ్యారు.

# చేనేత కార్మికులకు సన్మానం

**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** వరంగల్ రామన్నపేటలోని డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ట్రస్ట్ కార్యాలయంలో చేనేత కార్మికులైన బుర్ల మొండయ్య, బూర్ల దుర్గమ్మను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ చెమటను నూలుపోవుగా తయారు చేస్తూ తమ రక్తాన్ని రంగులుగా, తమ శ్రమను మన శరీరానికి అడ్డుకట్టగా వేస్తూ అందంగా రూపుదిద్దడంలో భాగంగా వీరు చేస్తున్నటువంటి కృషి అభినందనీయం అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, నల్ల సత్యనారాయణ, రమణ, రామ శ్రీనివాస్, పొన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 9 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 150


# భూపాలపల్లిలో బీఆర్ఎస్ యూత్ వినూత్న నిరసన!

- రోడ్డుపై 'చేపల వేట'..!
- నత్తనడకన సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు..



**భూపాలపల్లి ఆగస్ట్ 8 పీపుల్స్ డైరీ..** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై బీఆర్ఎస్ (టిఆర్ఎస్) యూత్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిఆర్ఎస్ అర్బన్ యూత్ ప్రధాన కార్యదర్శి మహేందర్ యాదవ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వర్షపు నీరు గుంతల్లో నిలిచి చెరువులను తలపిస్తున్నాయని, వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మండిపడ్డారు. అధికారుల, పాలకుల అలసత్వానికి నిరసనగా రోడ్డుపై చేరిన వర్షపు నీటి గుంతల్లో చేపల వలలు, గాలాలు వేసి చేపలు పడుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ.. సుభాష్ కాలనీ ప్రధాన రహదారి పనులు ప్రారంభించి నెలలు గడు-స్తున్నా పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయమై గుంతలు తేలి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిలిచి పోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి, ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, యూత్ ప్రతినిధులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం 12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే వేయాలి

- ఈనెల 10న జీఎం కార్యాలయం ముందు ధర్నా
- జాతీయ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్
- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు




**భూపాలపల్లి : ఆగస్ట్ 8 పీపుల్స్ డైరీ...** సింగరేణి యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం వెంటనే 12వ వెజ్ బోర్డు వేతన కమిటీని వేసి వేగంగా అమలుపరచాలని ట్రేడ్ యూనియన్ జాతీయ సంఘాల నాయకులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సి ఐ టి యు సి నాయకులు మంద నర్సింగరావు, ఐ ఎన్ టి యు సి నాయకులు జోగబుచ్చయ్య, హెచ్ ఎం ఎస్ నాయకులు నరేష్ నేత లు డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్ లో జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కోల్ ఇండియా వ్యాప్తంగా 12వ పేజీ బోర్డు కమిటీ వేయాలని కోరుతూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఈనెల 10న జిఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పిలుపునిచ్చారు. గతంలో 11వ వేజ్ బోర్డు ఆరు నెలల ముందే వేజ్ బోర్డు కమిటీ వేసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు 12వ వేజ్ బోర్డు సమయం దాటిన కమిటీ ఎందుకు వేయడం లేదని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. కలకత్తాలో కోల్ ఇండియా వ్యాప్తంగా ఏర్పాటుచేసి 12వ వేజ్ బోర్డు విషయం మాట్లాడకుండా లేబర్ కోడలు అమలు గురించి మాట్లాడడం పై కార్మిక సంఘాలు మండిపడ్డాయి. ఏ పరిశ్రమలో లేనంతగా సింగరేణి బొగ్గు రంగంలో కార్మిక కోడ్ లను అమలు చేయడంపై వారు మండిపడ్డారు. లేబర్ కోడ్ ల పేరుతో ఇంతవరకు 12వ పేజీ బోర్డుపై మాట్లాడకుండా కాలయాపన చేస్తున్న కార్మిక సంఘాలు ఆగ్రహించి కోల్ ఇండియా వ్యాప్తంగా ఈనెల 10న అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బి ఎం ఎస్ పాల్గొనక పోవడం దురదృష్టకరమని, వేజ్ బోర్డు విషయంలో వారు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సెప్టెంబర్12 న రాంచీలో జరిగే సదస్సులో వేజ్ బోర్డు విషయంపై స్పష్టత రాకుంటే కోల్ ఇండియా వ్యాప్తంగా సమ్మె తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే వేజ్ బోర్డు కమిటీని వేయాలని జిఎం కార్యాలయాల ముందు సోమవారం జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు ట్రేడ్ యూనియన్ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చెందర్, ఐలయ్య, బీమనాదుని సత్యనారాయణ, రామచందర్, సిఐటియు నాయకులు దుడ్డేల సాయిలు,రమేష్, హెచ్ఎంఎస్ నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

# రైతుల నడ్డివిరుస్తున్న కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు...

- దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు నీరు అందించాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి...



**భూపాలపల్లి ఆగస్ట్ 8 పీపుల్స్ డైరీ..** రైతులకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి .శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆశించిన స్థాయిలో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు,సాగునీటి అవసరాల కోసమే దేవాదుల ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం నెలకు 6 టి.ఎం.సి ల నీటిని ఎత్తిపోయాల్సి ఉండగా,9 పంపులు నడవాల్సిన చోట 6 లేదా 7 మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. పదవులు పొందిన పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదన్నారు.రామప్ప నుంచి గ్రావిటీ ద్వారా గణపురం చెరువుకు నీటిని తీసుకురావడానికి మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 18 కోట్లు వెచ్చించి నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను పక్కనపడేసింది. నీటిని తెచ్చే మార్గం ఉన్నా, పంటలను ఎండబెట్టడం బాధాకరం. వెంటనే గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రైతులకు నీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం సరికాదని ఎద్దేవా చేశారు. ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వమే రైతుల పొట్ట కొడుతోందని,రైతుల పక్షాన బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.అదే విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని గండ్ర కోరారు. వచ్చే ఆగస్టు 15 నాటికి పెంచిన పింఛన్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మరియు గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాటిమీది గుంపు గ్రామపంచాయతీ నిరుపేద ఇంట్లో కోతుల బీభత్సం

- దాదాపు 200ల వానరాల సంచారం.. తృటిలో తప్పిన ప్రమాదం
- కోతుల దాడి నుంచి చిన్నారులు రవి చందర్, శ్రీరామ్ తప్పించుకోవడంతో ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు





**సింగరేణి (కారేపల్లి) ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ):** పాటిమీది గుంపు: గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 200ల వరకు కోతుల గుంపు సంచరిస్తూ గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఇళ్లపైకి ఎక్కుతూ, ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను ధ్వంసం చేయడంతో పాటు చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.తాజాగా కోతుల దాడి నుంచి చిన్నారులు రవి చందర్, శ్రీరామ్ తృటిలో తప్పించుకున్నారు. కోతులు ఒక్కసారిగా దాడికి యత్నించడంతో చిన్నారులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు అప్రమత్తమై వారిని రక్షించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధారావత్ రాజకుమారి ఇంట్లో బీభత్సం పాటి మీది గుంపు గ్రామానికి చెందిన ధారావత్ రాజకుమారి రేకుల ఇంట్లోకి కోతుల గుంపు చొరబడి నానా బీభత్సం సృష్టించింది. ఇంట్లో నిల్వ ఉంచిన 5 క్వింటాల బియ్యం, పప్పులు, ఇతర ధాన్యాలు, నిత్యావసర సరుకులు, నూనె డబ్బాలు, పిల్లల పాఠ్యపుస్తకాలు, బట్టలు తదితర వస్తువులను చిందరవందర చేసి తీవ్ర నష్టం కలిగించాయి.ఇల్లు రేకులతో ఉండటంతో కోతులు సులభంగా ఇంట్లోకి ప్రవేశిస్తున్నాయని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. రోజువారీ అవసరాల కోసం తెచ్చుకున్న సరుకులు కోతుల బారిన పడటంతో ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు**

ధారావత్ రాజకుమారి కుటుంబం ప్రస్తుతం రేకుల ఇంట్లోనే నివసిస్తోంది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం ఎదురుచూస్తున్నామని, పక్కా ఇల్లు ఉంటే కోతుల బెడద నుంచి కొంతైనా రక్షణ పొందే అవకాశం ఉండేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తమ పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి ఇందిరమ్మ ఇంటి విషయంలో న్యాయం చేయాలని కోరుతున్నారు. కోతులను పట్టించి ఉపశమనం కల్పించాలి.కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోకి కోతులు చొరబడకుండా తలుపులు, కిటికీలు మూసుకుని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లే సమయంలో కోతులు దాడి చేస్తాయేమోనని భయపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ తక్షణమే స్పందించి సంబంధిత అటవీశాఖ అధికారులతో మాట్లాడి కోతులను పట్టించే చర్యలు చేపట్టి గ్రామస్తులకు ఉపశమనం కల్పించాలని కోరుతు న్నారు. ఇప్పటికే పలుమార్లు కోతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నారులపై కోతుల దాడులు జర గకముందే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, కోతులను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతాల్లోకి తరలించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోదావరి కరకట్టకు శాశ్వత పరిష్కారం చేపట్టాలి చేపట్టాలి

**కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు**



**ఏటూరు నాగారం ఆగస్టు 08 (పీపుల్స్ డైరీ) :** స్థానిక బీజేపీ జిల్లా కౌన్సల్ నెంబర్ మరియు ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గద్దల హరిబాబు గడ్డం శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిదంగా ఏటూరునాగారం చుట్టూ నిర్మాణం చేసిన కరకట్ట ప్రమాదంలో ఉంది. ప్రతి సంత్సరం జులై, ఆగస్టు నెలలో వర్షాలు పడగానే గోదావరి ఉధృతంగా రావడం వల్ల కరకట్ట కోతకు గురికావడం జరుగుతుంది. కానీ ఈ విషయంపై ప్రభుత్వానికి, మంత్రులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా తాత్కాలికంగా మరమ్మత్తులు చేయడం గోదావరి వచ్చినప్పుడే మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ రావడం అధికారులు స్పందించడం లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని పునరావస కేంద్రాలకు తరలించడం జరుగుతుంది. కానీ ఇంతవరకు గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు మూడు సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ గాని పట్టించుకోలేదు. దయచేసి మీరు ఎటూరు నాగరం మండల కరకట్ట శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోగలరని లోతట్టు ప్రజల ప్రాణాలు కాపాడి సహకరించగలరని కోరుతూ ఉన్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జాడి రామరాజు నేత, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ఏటూరునాగారం మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండగొర్ల రాంబాబు, ఏటూరునాగారం సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హై జంప్ లో సిల్వర్ మెడల్ సాధించిన ఏజెన్సీ క్రీడాకారుడు




**ఏటూరు నాగారం ఆగస్టు 08 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం ఏజెన్సీ గ్రామానికి చెందిన క్రీడాకారుడు జి. సాయిరామ్‌కు హైజంప్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ కుమారస్వామి తెలిపారు.ములుగు జిల్లా ఏటూరు నాగారంకు చెందిన క్రీడాకారుడు జి. సాయిరామ్ 12వ తెలంగాణ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియ న్షిప్స్ – –2026లో హైజంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. హనుమ కొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సాయిరామ్ 1.59 మీటర్ల ఎత్తును అధిగమించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని కోచ్‌లు పి. కుమారస్వామి, కె. భావనలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు.

# ఘనంగా బోనాల పండుగ

**కనువిందు చేసిన విద్యార్థుల సాంప్రదాయ వేషాదరణ**



**జమ్మికుంట ఆగస్టు 08పీపుల్స్ డైరీ :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ వేడుకలను జమ్మికుంట కేరళ పాఠశాలలో శనివారం రోజునఘనంగా నిర్వహించారు విద్యార్థుల్లో చిన్నతనం నుంచే మంచి విద్యను అభ్యసించడంతో పాటుతెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఎంతో ప్రాధాన్యత వహిస్తున్న కేరళ పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేసి పోతురాజు వేషధారణలతో కనివిందు చేశారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కే ఎస్ బెన్ని గారు అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేస్తూ తద్వారా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక అయినబోనాల పండుగ విశిష్టమైన స్థానంతో కట్టుబొట్టు ఆచార వ్యవహారాలతో మహోన్నత స్థానం ఉందన్నారు పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల వేషధారణతో నృత్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు**



**జమ్మికుంట అగస్ట్ 08పీపుల్స్ డైరీ.** పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, ఆరు డీఏలు మరియు అనేక విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో జమ్మికుంటలోని ఉపాధ్యాయులందరూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి , టీపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి అవినాష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ఆగస్టు 12, 13 తారీఖులలో మండల కేంద్రములలో , ఆగస్టు 19 వ తారీఖున జిల్లా కేంద్రంలో , ఆగస్టు 29 న ఇందిరా పార్కులో ధర్నా చేస్తామని అప్పుడు కూడా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నించకపోతే అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని అందరూ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలు అమృతం

ఇందిరానగర్ లో తల్లి పాల వారోత్సవాలు-ముఖ్యఅతిథి సర్పంచ్ అంబాల రాజ్ కుమార్



**ఎల్కతుర్తి ఆగస్టు 8 ( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని ఇందిరానగర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు అంగన్వాడి టీచర్ ఎడ్ల రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబాల రాజు కుమార్ ఉపసర్పంచ్ కోరే లావణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానమని పేర్కొన్నారు. శిశువు పుట్టిన వెంటనే మొదటి గంటలో తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. పసుపు రంగులో వచ్చే మొదటి పాలు (కొలస్ట్రమ్) శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. శిశువుకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని నీరు తేనె గ్లూకోజ్ లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడడం సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. బాలింతలు పరిశుభ్రత పాటించడం తగినంత విశ్రాంతి తీసుకోవడం పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లిపాలు సమృద్ధిగా ఉత్పత్తి అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు స్వరూప రాణి పుష్పలత ఆశా వర్కర్ కడారి మాధవి అంగన్వాడి టీచర్ ఎడ్ల రజిత ఆయా సందెల జ్యోతి పిల్లల తల్లులు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# చలో జైల్ బరో పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి ఆగస్టు 8 ( పీపుల్స్ డైరీ ) :** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న జైల్ బరో కార్యక్రమం పోస్టర్ ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కార్యవర్గ సభ్యురాలు లోకిని స్వరూప, లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం బహుళ జాతి కంపెనీల కొమ్ముకాస్తూ పేదవాడికి నిత్యవసర వస్తువుల ధరలను పెంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఆగస్టు పదిన మండల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి జైలు బరో కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లె రాధా, షణ్ముఖం, షఫీ, అనూష, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సలహాదారు వేము నరేందర్ రెడ్డిని కలిసిన భూభారతి ఆపరేటర్లు



**భీమదేవరపల్లి ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భూభారతి ఆపరేటర్ల బృందం రాజ్యసభ సభ్యులు,రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేము నరేందర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూభారతి ఆపరేటర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా,వారు ఎంతో సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఆపరేటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచాల సాయిరాం,గోళ్ళ నాగరాజు,జి. శ్రీకాంత్ రెడ్డి, ముత్తినేని సత్యనారాయణ, మలోతు శ్రీనివాస్, మేకల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానసికంగా వేధించడం సబబు కాదు

వృద్ధ దంపతుల ఆవేదన



**శంకరపట్నం ఆగస్టు:08 పీపుల్స్ డైరీ :** వృద్ధాప్యంలో తమను మానసికంగా వేధించడం సబబు కాదని, తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించవద్దని శంకరపట్నం మండలం చింతలపల్లికి చెందిన నిమ్మశెట్టి వసంత, బాబురావు దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ--- 2021లో తమ కష్టార్జితమైన భూమిలో ఇద్దరు కుమారులకు తలా 2 ఎకరాల 20 గుంటలు ఇచ్చి, తమ నిర్వహణ కోసం 38 గుంటలు ఉంచుకున్నామని తెలిపారు. ఇల్లు నిర్మించుకోవడానికి చేసిన అప్పులు తీర్చేందుకు తమ వద్ద ఉన్న భూమిని విక్రయించాలనుకోగా,చిన్న కుమారుడు తన పలుకుబడితో అడ్డుపడ్డాడని పేర్కొన్నారు. వేరే దారి లేక పెద్ద కుమారుడికే ఆ భూమిని విక్రయించేందుకు ఒప్పించి అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. దీనిపై చిన్న కుమారుడు సోషల్ మీడియా (వాట్సాప్) గ్రూపుల్లో తమపై తప్పుడు ప్రచారం చేస్తూ వేధిస్తున్నాడని వాపోయారు. చిన్న కుమారుడు ఉద్యోగంలో ఉండటం వల్ల తమకు ప్రభుత్వ పెన్షన్ కూడా రావడం లేదని, తాము సక్రమంగానే వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు. నిజానిజాలు తెలుసుకోకుండా తమపై తప్పుడు కథనాలు రాస్తే సహించేది లేదన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మనీషా లక్ష్మీ మదన్‌లాల్

- పలు కుటుంబాలకు పరామర్శ.. బాధితులకు అండగా ఉంటామని భరోసా



**సింగరేణి, (కారేపల్లి) ఆగస్టు 8: (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండలంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మనీషా లక్ష్మీ మదన్‌లాల్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజాపక్షం విలేకరి లాకావత్ రాము, మాజీ దిశా కమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మణ్ల నాయనమ్మ లాకావత్ అంజి (101) మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మనీషా లక్ష్మీ మదన్‌లాల్ పరామర్శించారు. అంజి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గుంపెల్లగుడెం గ్రామానికి చెందిన తాటి నారాయణ (60) మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. అదే గ్రామానికి చెందిన పొదిరి శ్రీను పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మనీషా లక్ష్మీ మదన్‌లాల్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండటం తన బాధ్యత అని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. బాధిత కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు వాంకుడోత్ జగన్ నాయక్, మండల నాయకులు దొంకెన రవీందర్, తాత వెంకన్న, రవీందర్ రెడ్డి, కొత్తతండా సర్పంచ్ ధారావత్ మంగీలాల్, సూర్యతండా మాజీ సర్పంచ్ జర్పుల హచ్చు, కిలారి వెంకటేశ్వర్లు, మండల యువ నాయకులు సోమందుల నాగరాజు, జడల కళ్యాణ్, మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాల్, ధారావత్ వికాస్, భూక్య మధు, పొక్కిలి యుగంధర్, గంగారబోయిన మురళి, రాజేష్ నాయక్, పలిక వీరస్వామి, కోటి, పొడుగు హరీష్, చింతల సంపత్, దానబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల పారదర్శకతకు తొలి అడుగు.. నియంత్రణ చట్టం తీసుకురావాలి

బిఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జేకే డిమాండ్



**జమ్మికుంట , ఆగస్టు 8 ( పీపుల్స్ డైరీ ) :** ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజుల వివరాలను తప్పనిసరిగా బహిరంగంగా ప్రకటించేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జేకే అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై బి ఆర్ ఎస్ వి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాల ఫలితంగానే ఫీజుల పారదర్శకత దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తొలి అడుగుగా భావిస్తున్నామని తెలిపారు. అయితే ఫీజుల వివరాలను ప్రకటించడం మాత్రమే సరిపోదని, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జేకే డిమాండ్ చేశారు. తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం పడకుండా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక "ఫీజుల నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ బిల్లు" ప్రవేశపెట్టి చట్టబద్ధమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్య హక్కు.. వ్యాపారం కాదు అని పేర్కొన్న ఆయన, విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై భరించలేని స్థాయిలో ఫీజుల భారం మోపడం అన్యాయమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి బి ఆర్ ఎస్ వి చేస్తున్న సూచనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అసెంబ్లీలో బలమైన చట్టాన్ని తీసుకురావాలని జేకే కోరారు. విద్యా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం మరింత ముందుకు రావాలని అన్నారు. దశాబ్దాలుగా సాగుతున్న ప్రజాస్వామ్య పోరాటాలు, సమిష్టి గొంతుకలు, శాంతియుత ఉద్యమాలు ప్రభుత్వాలపై ప్రభావం చూపి అర్థవంతమైన మార్పును తీసుకురాగలవని ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చే వరకు, అధిక ఫీజుల భారం తగ్గే వరకు తమ పోరాటం కొనసాగుతుందని జేకే స్పష్టం చేశారు.

# ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమంకు వేలాది కార్మికులు తరలిరండి

- ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ సింగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్
- సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్



**వీణవంక ఆగస్టు 09( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో జైలు బరో కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని జైల్ బరోకు పిలుపునివ్వడం జరిగింది. ఈ జైల్ భరో కు వీణవంక మండలం నుండి వేలాది మంది తరలి రావాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకురావడం జరిగింది. దీనివల్ల కార్మిక వర్గం నష్టపోతుంది అని అదే విధంగా రైతంగానికి గిట్టుబాటు ధర ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది అని పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వి.బి.జి.రాంజీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం లో 90 శాతం నిధులని 60 శాతం కు కుదించింది కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత నుండి క్రమంగా తప్పుకునే విధంగా ఈ చట్టంలో ఉంది. దీనివలన గ్రామీణ పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారు అని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరుతో ఇతర దేశాల నుండి 32 రకాల వస్తువులను దిగుమతి చేస్తూ ఈ దేశంలో రైతులకు నష్టం కలిగించే విధంగా ఈ ఒప్పందాల్ని నరేంద్ర మోడీ చేయడం జరిగింది. అందుకు ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను ఐక్యం చేస్తూ సమరశీలమైన పోరాటాన్ని ఉద్ధృతం చేసేందుకే ఈ జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడు తూ కార్మికుల సమస్యల కోసం కార్మిక చట్టాల అమలు కోసం అనేక దఫాల్గా పోరాటం చేసిన బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహరించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ పోరాటం కొనసాగుతుందని ఈ జైల్ బరో కార్యక్రమంలో మండలంలోని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, దాసరపు వెంకటేష్ సిఐటియు కో. కన్వీనర్,దాసరపు కొమురయ్య ,దాసరపు మల్లయ్య, దాసరపు శంకర్, అమాలి సంఘం నాయకులు ,కీర్తి శివ ,ఆవుల రాజు ,మర్రి రవి ,కే .రాజు నాగరాజు ,ఓదెలు రాజేందరు ,ఆర్ .సాగరు, అయిల్ కుమారు ,భద్రయ్య రమేష్ ,ఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

- ప్రజలు సర్వేకు సహకరించాలి
- ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



**జమ్మికుంట, ఆగస్టు 8:పీపుల్స్ డైరీ.** జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న లిపిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (ప్లస్ --2026)లిలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ వారి కార్యాలయా ల్లో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయమైన గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేస్తామని పేర్కొన్నారు. అలాగే జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా సేకరిస్తామని తెలిపారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్, బిల్ కలెక్టర్ గుంటి సాయికృష్ణ, మెప్మా సెక్షన్ సిబ్బంది బండి రజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పొదుపు సంఘం ఆసరా

**సైదాపూర్ ఆగస్టు 8 ( పీపుల్స్ డైరీ ):** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని స్థానిక పురుషుల పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండి, ఇటీవల అకాల మరణం చెందిన ఇద్దరు సభ్యుల కుటుంబాలకు శనివారం సంఘం ప్రతినిధులు ఆర్థిక భరోసా కల్పించారు. మృతులకు రావాల్సిన పొదుపు, సామూహిక, అభయ నిధులను వారి కుటుంబ సభ్యులకు (నామినీలకు) అందజేశారు. బాధిత కుటుంబాలకు అందిన సాయం వివరాలు:గదాపాక కుటుంబానికి రూ. 1,03,650: సంఘంలో సభ్యుడిగా ఉన్న గదాపాక కొమురయ్య ఇటీవల మరణించడంతో, ఆయనకు రావాల్సిన మొత్తాన్ని నామినీ అయిన ఆయన భార్య సమ్మక్కకు అందజేశారు. ఇందులో సామూహిక నిధి 1, 2 ద్వారా రూ. 70,000, పొదుపుల కింద రూ. 14,650, బోనస్ రూ. 9,000, అభయనిధి రూ. 10,000.. వెరసి మొత్తం రూ. 1,03,650 అందజేశారు. బొంగోని కుటుంబానికి రూ. 86,570: ఇదే సంఘానికి చెందిన మరో సభ్యుడు బొంగోని రాజావీరు కూడా ఇటీవల కన్నుమూశారు. దీంతో ఆయన నామినీ అయిన కుమారుడు బొంగోని రమేష్‌కు సామూహిక నిధి ద్వారా రూ. 70,000, పొదుపుల కింద రూ. 12,000, బోనస్ రూ. 4,570 కలిపి మొత్తం రూ. 86,570 లను అందజేశారు. పాల్గొన్న ప్రతినిధులు: సమితి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి మరియు సంఘ అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్, సంఘ పర్యవేక్షకులు భూపెల్లి రవీందర్, సమితి ఉపాధ్యక్షులు ముత్యాలు ఓదెలు, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు ముజ్జిగ రామకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు పాలకవర్గ సభ్యులు కోడెం సురేష్, ధోనికన మారుతీ, అనగోని శ్రీనివాస్, వేముల కిషోర్, ఖమ్మం రమేష్, పైడిపెల్లి రమేష్, బత్తుల సదానందం, భూపెల్లి ఏశ్వంతు, బొల్ల అజయ్ కుమార్,పోలోజు నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 9 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 150


# పట్టుదలతోనే విజయానికి బాటలు- రెండేళ్లు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- **విద్యార్థులకు మేడ్చల్ జోన్ ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి సూచన**

**మేడ్చల్, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ):** జీవితంలో పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని మేడ్చల్ జోన్ ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండేళ్ల విద్యాభ్యాసం ఎంతో కీలకమని, ఈ సమయంలో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చని సూచించారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం శ్రీ గార్డెన్‌లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, లక్ష్యసాధన వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలను గౌరవిస్తూ విద్యలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి కోసం నిరంతర శ్రమ చేయడం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చు కోవచ్చని పేర్కొన్నారు. బంగారు భవిష్యత్తుకు ఇదే సరైన సమయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజికవేత్త మంజులాదేవి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక సమయమని అన్నారు. తల్లిదండ్రులు, గురువుల బోధనలను శ్రద్ధగా విని మంచి మార్గంలో పయనించాలని సూచించారు. ఈ రెండేళ్లను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాం స్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల నృత్యాలు, పాటలు, వివిధ కళా ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. విద్యార్థుల ప్రతిభను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎస్ఐ భానుచందర్ గౌడ్, కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు..స్థానికుల అభినందనలు

- **ప్రజా సమస్యపై తక్షణ స్పందన**
- **కిందపడిన బారికేడ్లను సరిచేసిన సాయిపేట శ్రీనివాస్**

**మేడ్చల్, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ):** ప్రజా సమస్యను గుర్తించిన వెంటనే స్పందించి పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ముందుండారు. గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో రహదారిపై నూతనంగా నిర్మించిన మ్యాన్‌హోల్‌కు రక్షణగా ఏర్పాటు చేసిన బారికేడ్లు కిందపడిపోవడంతో వాహనదారులు, పాదచా రులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన సాయిపేట శ్రీనివాస్ వెంటనే స్పందించి, కిందపడిపోయిన బారికేడ్లను స్వయంగా పైకి లేపి సక్రమంగా సర్దారు. మ్యాన్‌హోల్ వద్ద బారికేడ్లు సరిగా లేక పోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలకు అవకాశం ఉందని గుర్తించి, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా వాటిని సురక్షితంగా ఏర్పాటు చేశారు. అధికారుల కోసం వేచి చూడకుండా సమస్యను గుర్తించిన వెంటనే తన వంతు బాధ్యతగా స్పందించడం ద్వారా సాయిపేట శ్రీనివాస్ బాధ్యతాయుత వైఖరిని చాటుకున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రహదారులపై ప్రమాదకర పరిస్థితులు కనిపించినప్పుడు తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచించారు. సాయిపేట శ్రీనివాస్ స్పందించిన తీరును పలువురు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, లేబర్ సెల్ అధ్యక్షులు కావాలి భాస్కర్, అనిల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలలో కలగానే రామాలయ నిర్మాణం..భక్తుల కోరిక నెరవేర్చు స్వామి

**చిట్యాల, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** భారతదేశ చరిత్రలో దేవాలయాలు అతి ముఖ్యమైన అంశాలలో ఒకటి. అది ప్రార్థన స్థలం మాత్రమే కావు మన సంస్కృతి మరియు సాంప్రదాయానికి నిలయం. హిందూ పురాణాల ప్రకారం దేవుడు సర్వాంతర్యామి అయినప్పటికీ ఆలయాల్లో తీర్థ స్థలాల్లో త్వరగా అనుగ్రహిస్తాడని విశ్వాసం భక్తులకు ఉంటుంది అందుకే ప్రతి గ్రామంలో ఆలయం ఉండాలి. ఆలయం ఉండడం వలన ఆధ్యాత్మిక మరియు శాస్త్రీయ లాభాలు ఉంటాయి. భక్తులు ఆలయాలకు వెళ్లడం అక్కడ కొలువుదీరిన దేవతామూర్తులను పూజించడం అనాది హిందూ సాంప్రదాయంగా వస్తుంది.

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం పరిధిలోని చింతలపల్లి ప్రాంతంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఉంది. అదేవిధంగా వెంకట్రావుపల్లి సి ప్రాంతంలో మరో ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఈ రెండు ఆలయాలను ఆయా ప్రాంతాల ప్రజలు గత కొన్ని సంవత్సరాల క్రితం విరాళాల చందాల రూపంలో ఆర్థిక వనరులను సమకూర్చుకొని స్వచ్ఛందంగా ప్రజలందరి భక్తుల సహకారంతో నిర్మించుకున్నారు. మండల కేంద్రానికి మెయిన్ సమీప ప్రాంతాలైన గ్రామపంచాయతీ సమీప బీసీ కాలనీ మరియు రాంనగర్ కాలనీ ప్రాంతాల వారికి ఎటువంటి ఆలయం లేకపోవడం వలన ఆయా ప్రాంతాల ప్రజలు భక్తులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. స్థానిక సర్పంచి ఎన్నికల సమయంలో తాము గెలువగానే రామాలయ నిర్మాణం చేపడతామని ఎన్నికల హామీ ఇచ్చిన నాయకులు తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొనుటకు రామాలయ నిర్మాణం చేపట్టాలని చిట్యాల గ్రామస్తులు భక్తులు కోరుతున్నారు. భక్తుల ప్రగాఢ కోరిక అయిన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో రామాలయ నిర్మాణం చేయడానికి భక్తులు ప్రజలు దాతలు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ పెద్దల సహకారంతో ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి ఆ సమయంలోనే మండల కేంద్రంలోని రామాలయం గుడి నిర్మాణం కోసం ప్రత్యేకించబడిన స్థలంలోనే రామాలయ నిర్మాణం కోసం భూమి పూజ కూడా నిర్వహించారు. అప్పుడు వచ్చిన విరాళాలతో ఆలయ నిర్మాణం కోసం సామాగ్రి కూడా తీసుకొచ్చారు. కానీ కొన్ని అనివార్య కారణాల వలన ఆ సమయంలో ఆలయ నిర్మాణం కాలేదు దాంతో ప్రజలు భక్తులు దాతలు అసంతృప్తి కి గురయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి బీసీ కాలనీ రామ్ నగర్ కాలనీ భక్తులు తాత్కాలిక ఉత్సవ విగ్రహాలతో మాత్రమే పూజా కార్యక్రమాలు నిర్వహించి దాంతోనే సరిపెట్టుకుంటున్నారు. హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో వచ్చే పండుగలలో భాగంగా ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి వినాయక చవితి దుర్గామాత ఉత్సవాలు తదితర పండుగల సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి తాత్కాలికంగా పూజలు నిర్వహిస్తున్నారు తప్ప శాశ్వతంగా ఆయా దేవుళ్లకు ఆలయ నిర్మాణాలు చేసుకొని నిత్య పూజలు చేసిన వ్యవస్థ లేదు. బీసీ కాలనీ రామ్ నగర్ కాలనీకి మాత్రమే ఎటువంటి దేవాలయం లేకపోవడంతో భక్తులు ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

రామాలయ నిర్మాణం కోసం కమిటీలు వేస్తున్నారు విరాళాలు వసూలు చేస్తున్నారు తప్ప మనస్ఫూర్తిగా దైవ సంకల్పంతో ప్రయత్నం చేయడంలో ప్రజలు భక్తులు దాతలు విఫలమవుతున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. రామాలయ నిర్మాణం కోసం బీసీ కాలనీ రామ్ నగర్ కాలనీ భక్తులు ప్రజలు తమకు తోచినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యతలు గ్రామంలోని ప్రముఖులు యువత దాతలు మనస్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగితే రామాలయ ఆలయ నిర్మాణం ఎందుకు కాదు..? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయ నిర్మాణాన్ని ఎవరు అడ్డుకుంటున్నారు..?మండల కేంద్రంలో రామాలయ నిర్మాణం కోసం జిల్లా మండల గ్రామ ప్రజా ప్రతినిధుల నాయకులు గ్రామంలో ఆర్థికంగా స్థిరపడిన వారి సహాయ సహకారాలతో ముందుకు వెళితే ఆలయ నిర్మాణం కష్టతరం కాదు మండల కేంద్రంలో రామాలయ గుడి నిర్మాణం కచ్చితంగా అయి తీరుతుంది అని భక్తులు ప్రజలు నమ్ముతున్నారు. రామాలయ నిర్మాణం తొందరగా జరపాలని దానికి ప్రజల సహకారం ఉంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. వెంటనే అన్ని వర్గాలతో ఆలయ నిర్మాణ నూతన కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారంతో భక్తుల సహకారంతో అదే విధంగా ప్రభుత్వ సహకారంతో రామాలయ నిర్మాణానికి పూనుకోవాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు. చిట్యాల మండల కేంద్రంలో పిఎసిఎస్ గ్రౌండ్ ప్రక్కనే గల రామాలయ ఆలయ నిర్మాణంను ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో భక్తులు ప్రజలు దాతలు ప్రముఖులు పెద్ద మనుషులు యువత ఉద్యోగులు విరాళాలు చందాల రూపంలో ఆర్థిక వనరులను సమకూర్చుకొని చిట్యాల మండల కేంద్రంలో రామాలయ నిర్మాణం చేయాల్సిందేనని భక్తులు అపార నమ్మకంతో ముక్తకంఠంతో ఆ శ్రీరామచంద్రమూర్తి ని వేడుకుం టున్నారు. అతి తొందరలోనే రామాలయ నిర్మాణం జరగాలని ఆ శ్రీరామచంద్రమూర్తిని వేడుకుందాం...



# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

- **సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.**
- **కన్వీనర్ బండ నరేందర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్**

**కరీంనగర్ ఆగస్టు 8 పీపుల్స్ డైరీ :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి మేడం ఆదేశాల మేరకు ఈరోజు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం- 2005 సమర్ధవంతమైన అమలు కోసం జిల్లా సమాచార హక్కు (ఆర్టిఐ) కమిటీ ఏర్పాటు జిల్లా స్థాయి మానిటరింగ్ మెంబర్స్ వ్యవస్థ పునరుద్ధరణ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ సహాయ కేంద్రం ఏర్పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి అధికారిక ప్రాతినిధ్యం కల్పించి రాష్ట్ర ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కు సిఫారసు చేయవలెనని కరీంనగర్ జిల్లా కమిటీ కన్వీనర్ బండ నరేందర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్. ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇంకా సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు పూర్తి అవగాహన లేకపోవడం వలన మా యొక్క సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి కమిషన్ లో సభ్యత్వం కల్పించడం ద్వారా మరింత ప్రజలను చైతన్యం చేయగలమని, కాబట్టి కచ్చితంగా మాకు ఆ అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండ నరేందర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ మరియు తిరగమల్ల నాగార్జున, కుమారస్వామి, రాజు, ప్రసాద్, మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సైధోనిగడ్డ తాండాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**రూ.10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం స్థానికుల సమస్యలకు పరిష్కారం**



**మేడ్చల్ ఆగస్టు 8:** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డు సైధోనిగడ్డ తాండా ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్య శ్రీదేవి రమేష్ శనివారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండా ప్రాంతంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్ మలోత్ రజిత రాజేందర్ నాయక్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

**నల్ల పోచమ్మ, దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



మేడ్చల్, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ): బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే నల్ల పోచమ్మ, దుర్గమ్మ తల్లి బోనాల పర్వదినం సందర్భంగా మేడ్చల్ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కురుమ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రజల ఐక్యతను, తెలంగాణ ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో పూజించడం తెలంగాణ ప్రజల సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని కోరారు. నల్ల పోచమ్మ, దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ సర్కిల్, ఉమ్మడి మేడ్చల్ మండలం, మేడ్చల్ డివిజన్ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పోలీస్, మున్సిపల్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలందరికీ ఈ సందర్భంగా కౌడే మహేష్ కురుమ బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మేడ్చల్ డివిజన్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్**



**మేడ్చల్, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ):** ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునే నల్ల పోచమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ డివిజన్ ప్రజలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. నల్ల పోచమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని కోరారు. మేడ్చల్ డివిజన్‌లో ప్రజలందరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేడ్చల్ డివిజన్ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పోలీస్, మున్సిపల్ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలందరికీ రామన్నగారి రాఘవేందర్ గౌడ్ బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ముస్తాబు అవుతున్న కాంగ్రెస్ జెండా గద్దె

**కమలాపూర్ ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ ) :** కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ జెండా గద్దె లేక తాత్కాలిక జెండాను ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చేసేవారు ఈ విషయమై డాక్టర్ మౌటం కుమార్ స్వామి చొరవ తీసుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆదేశాలతో కమలాపూర్ బస్టాండ్ సర్కిల్ కూడలి వద్ద కాంగ్రెస్ జెండా నిర్మాణం మొదలుపెట్టి త్వరగా పూర్తిచేసి అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది జెండా ఎగురవేయడానికి సిద్ధం చేసి ఉంచారు. ఈ జెండా గద్ద నిర్మాణం పూర్తయిన తర్వాత కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రతిపక్షాల పోరాట ఫలితంగానే కూచనపల్లి లో బిడ్జ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు

**అంకుస్ గండి బిడ్జ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలి**

**బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి**



**హుస్నాబాద్, ఆగస్టు 8, (పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ మండలం కూచన పల్లి గ్రామం లో వాగు పై బిడ్జ్ నిర్మాణం చేయాలని కోరుతూ ప్రభుత్వం పై ప్రతి పక్ష పార్టీ ల ఆధ్వర్యంలో అనేక సార్లు పోరాటం చేసిన ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది వర్షా కాలం లో వాగులోకి తాళ్ల చెరువు నీళ్లు రావడం తో వ్యవసాయ పనుల కోసం రైతులు వాగు అవుతల వైపు ఇబ్బందులుగా ఉండేది అదేవిధంగా కూచన పల్లి నుశీడి మాలపల్లె గ్రామానికి వెళ్ళాలి అంటే ప్రజలు అనేక కష్టాలు పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి కనీసం మూడు సంవత్సరాలకు దగ్గరకు వచ్చినశీకనైన ప్రభుత్వం స్పందించి బిడ్జ్ నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయల నిధులు కేటాయించి రైతుల ఇబ్బందులు తీర్చినశీదుకు గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. అదేవిధంగా ఎల్లమ్మ చెరువు మత్తడి పైన ఉన్న అంకుస్ గండి పై బిడ్జ్ నిర్మాణం కోసం కుడా ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం ఈ బిడ్జ్ నిర్మాణం చేస్తే కూచనపల్లి నుశీడి హుస్నాబాద్ పట్టణానికి రావడానికి ప్రజలకు మరియు అక్కడి ప్రాంత రైతులకు ఇబ్బందులు లేకుండా అవుతాయి అని తెలుపుతున్నాం.

# E 20 ఈతనాల్ మిశ్రమంపై నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

**BSP పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్.**




**హుస్నాబాద్, ఆగస్టు 8, పీపుల్స్ డైరీ :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ లో ఈతనల్ మిశ్రమాన్ని 20% కలుపుతామని తీసుకుంటున్న నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. పెట్రోల్లో 20% ఈతనాల్ కలిపితే భారీ స్థాయిలో వాహనాల యంత్రాలు , కొన్ని విడిభాగాలు చెడిపోయే అవకాశం ఉన్నదని, గత ప్రభుత్వాలు ఈ విషయమును దృష్టిలో ఉంచుకునే 5,10 శాతం మాత్రమే కల్పిన పరిస్థితులు ఉన్నాయి. అమెరికా, కెనడా , వివిధ దేశాలలో ఈతనాల్ మిశ్రమం కలిపిన పెట్రోల్ తో పాటు ప్యూర్ పెట్రోల్ కూడా బంకులలో అందుబాటులో ఉంచి అమ్మడం జరుగుతుంది. అమెరికాతో ఒప్పందంలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరి కుటుంబ వ్యాపారం కొరకు దేశంలోని లక్షలాది వాహనాలను తాకట్టు పెడతారా? మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో చర్చ జరపకుండా ముందుకు వెళ్లడం, ఈ 20 ఈతనల్ మిశ్రమం వల్ల ఎటువంటి ప్రయోజనాలు లబ్ధి ప్రజలకు చేకూరుతుందని నిపుణులతో చర్చించకుండానే నిర్ణయం తీసుకోవడం ప్రజలను నట్టేట ముంచడమే అని తెలుపడం జరుగుతుంది. మోడీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి వల్ల దేశం ఆర్థికంగా ఒక డాలర్ కు 99 రూపాయలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పడిపోవడమే కాక పేద మధ్యతరగతి ప్రజలు పక్కనున్న దేశాల కంటే చాలా మటుకు దారిద్ర రేఖ దిగువకు చేరుకున్నారు. ఆర్థికంగా పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందకుండా ఒక రకంగాదాడి చేయడమే అని తెలపడం జరుగుతుంది.

# ప్రమాదంలో బ్రిడ్జి...ఆర్టీసీ బస్సు బందు

**ప్రమాదంలో చిన్న కోడపాక బ్రిడ్జి..పట్టించుకోని ,నాయకులు అధికారులు**



**రేగొండ ఆగస్టు 8 పీపుల్స్ డైరీ..** చిన్న కొడపాక గ్రామ శివారు ప్రాంతాల్లోని బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నాయకులు అధికారులు మారుతున్న బ్రిడ్జి పరిస్తితి మారడం లేదు. గత ఏడాది కురిసిన బారి వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగుపోయడంతో వరద ప్రవాహానికి రోడ్లుకు ఇరువైపులా సగ భాగం కొట్టుకుపోయాయి. దాంతో వాహనదారుల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రోడ్డు బ్రిడ్జి పక్కన మట్టి కొట్టుకుపోయి ప్రదంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు ప్రమాదానికి నిలయంగా మారింది. ములుగు,పరకాల,కొప్పుల,వసంత పూర్,చిన్న కొడపాక ప్రాంతాల నుంచి అనేక వాహనాలు రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతూ ఉంటాయి. ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి .బ్రిడ్జి ప్రమాదంలో ఉండటం వల్ల ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా నిలిపిపి వేసారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిపి వేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు..ఆయా గ్రామాల ప్రజలు తమ తమ గ్రామానికి వెళ్ళాలి అంటే ఆటో ద్విచక్ర వాహనాలు తీసుకుని వెళుతున్నారు. రాత్రి ఏడు గంటల వరకు ప్రయాణం సాఫీగా సాగిన ఎనమిది దాటింది అంటే భయం గుప్పిట్లో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిన్నకోడపాక దామరంచపల్లి గ్రామాల మధ్యలో గల బ్రిడ్జి రిపేరు చేపించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు..

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ఒప్పందాలను రద్దు చేయాలి

- **ఆగస్టు 10న జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**
- **పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివనాయక్**



**సింగరేణి,(కారేపల్లి) ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ):** కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేద ప్రజలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలను తక్షణమే నిలిపివేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివనాయక్ డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివనాయక్ మాట్లాడుతూ.. దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా పేదరికం, ఆర్థిక అసమానతలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. దేశ సంపదను సృష్టించే ప్రధాన ఉత్పత్తి రంగాలైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో నిరంతరం శ్రమిస్తున్న రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల జీవించే హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. 1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా "క్విట్ ఇండియా" ఉద్యమం ద్వారా దేశం విడిచి వెళ్లాలని ప్రజలు నినదించి స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతం చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేడు భారత వ్యవసాయ రంగంపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్న కార్పొరేట్ సంస్థల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని, రైతుల రుణమాఫీకి ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని కోరారు. పంటల బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం--2025ను రద్దు చేయాలని, రైతులకు నష్టం కలిగించే విత్తన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను నిలిపివేసి, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. క్విట్ ఇండియా ఉద్యమం 84వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని భూక్య శివనాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మంగన్న, మీసం శ్రీను, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు భాగ్యక్క, రాధా తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో వీడని కుల వివక్ష రాక్షసి- అధికారుల నిమ్మకు నీరెత్తిన తీరుపై హెచ్చరిక!

- **బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి బోయిని బాబు**




**చిగురుమామిడి,ఆగస్టు 08(పీపుల్స్ డైరీ) :** అధికారం మారింది.. పాలకులు మారారు..కానీ చిగురుమామిడి మండలం, సుందరగిరి గ్రామ పంచాయతీలో దళితుల పట్ల సాగుతున్న కుల వివక్ష రూపం మాత్రం మారలేదు! సుందరగిరి గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ల విధుల కేటాయింపులో చోటుచేసుకున్న అసమానతలపై వివిధ రూపంలో అధికారుల దృష్టి కి తీసుకుపోయినా బాధ్యులైన అధికారుల్లో చలనం రాకపోవడంపై దళిత సంఘాలు, బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి నేత బోయిని బాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ... అధికారుల ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని, ఎంపీడీవోను మ్యానేజ్ చేస్తు బిల్ కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా ...అదీకారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని బోయిని బాబు మండి పండారు. సమాన గ్రేడ్, సమాన వేతనం పొందుతున్న మల్టీపర్పస్ వర్కర్లలో.. ఉన్నత విద్యార్హతలు కలిగిన దళిత సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే( పాకి పనులకు) డ్రైయిన్ల శుభ్రత, పారిశుధ్య పనులకే పరిమితం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియమావళి ప్రకారం పంచాయతీలో విధులు నిర్వర్తించేందుకు కార్యదర్శి, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, ఇతర సామాజిక వర్గానికి చెందిన ఒక వర్కర్‌కు ప్రత్యేకంగా బిల్ కలెక్టర్ బాధ్యతలు అప్పగించి, పంచాయతీ ఆఫీసులోనే కార్యదర్శి పక్కన కుర్చీ వేసి కూర్చోబెట్టడం వెనుక ఉన్న అసలు మర్మమేంటని ప్రశ్నించారు. చదువుకున్న దళితులను పాకి పనుల కోసం చేతిలో గంప, చీపురు ఇచ్చి రోడ్లపైకి పంపడం.. ఇతరులకు ఆఫీసు కుర్చీలు కట్టబెట్టడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును కాలరాయడమేనని స్పష్టమవుతోందని...ఈ వివక్షను అదీకారులకు తెలియచేసిన మండల ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరుపుతారని భావిస్తే, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ కుల వివక్షను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్హతల ఆధారంగా విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం: బిఎస్పి హెచ్చరిక**

అధికారులు ఇకనైనా ఈ అంశంపై విచారణ జరిపి, మల్టిపుల్ ఉద్యోగులకు సమాన న్యాయం చేయాలని లేనియెడల సంబంధిత అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తామని న్యాయపరంగా పోరాడుతామని ఈ సందర్భంగా బాబు హెచ్చరించారు.

# బీజేపీ పాలనలో ప్రజల అవస్థలు...మోడీని గద్దె దింపే వరకు సిపిఐ పోరు

- **సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**
- **సైదాపూర్ లో సిపిఐ పాదయాత్రలో చాడ**



**సైదాపూర్ ఆగస్టు 8 ( పీపుల్స్ డైరీ) :** దేశంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తుందని, దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో 3వ రోజు ప్రచార జాత అమ్మనగుర్తి లో పాదయాత్ర ప్రారంభమై బొమ్మకల్ రాయికల్ ఘన్పూర్ ఆకునూర్ గొల్లగూడెం మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయిపేట గడీల వరకు వరకు ఉత్సాహపూరితంగా సాగింది. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు,చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పని అయిందా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని, రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని, రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు. సహజ వనరులను కార్పొరేట్ మిత్రులు అదానీ, అంబానీ లకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్య, ఆరోగ్యం ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిం చాలని, ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలని, దళితులపై, మహి ళలపై అకృత్యాలను, దాడులను నిలిపివే యాలని, ప్రజా సమస్యల పరిష్కారంకై ఆగస్టు 6 నుండి దేశవ్యాప్తంగా సిపిఐ పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సెప్టెంబర్ 1వ తేదీన ఢిల్లీలో దేశంలో మార్పు కోసం మహా ర్యాలీతో ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సిపిఐ చలో ఢిల్లీ కి ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి అందే స్వామి పొన్నగంటి కేదారి బోయిని అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు కసిరెడ్డి సురేందర్ రెడ్డి గూడెం లక్ష్మి మండల పార్టీ కార్యదర్శి లంకదాసరి కళ్యాణ్ ఓజ్జా కొమురయ్య కొమ్ముల సమ్మయ్య నలువాల రవీందర్ జడల రాజేశం పుట్ట సంపత్ బొల్లి శ్రీనివాస్ బొల్లి రాజేష్ భాషవేణి సురేష్ ప్రజా సంఘాల నాయకులు వివిధ గ్రామాల సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివాసి గుడాలలో ఆకు పచ్చ జెండా ఎగరవేయాలి

**పోడు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బ సుధాకర్**



**ఏటూరు నాగారం ఆగస్టు 08 (పీపుల్స్ డైరీ) :** శనివారం పోడ్ దెబ్బ సమావేశం ములుగులోజరిగినది. ఈ సమావేశం కి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గాలి సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరైన పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయకపోడ్ మాట్లాడుతూ ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రతి గూడెంలో ఆదివాసీ ఆకుపచ్చ జెండా ఎగురవేయాలని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి. ఆదివాసీ ఐక్యతను చాటాలని దబ్బా సుధాకర్ నాయకపోడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ ప్రజల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు మరియు అస్తిత్వ పరిరక్షణ కోసం అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9ను అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచంలోని ఆదివాసీ ప్రజల హక్కులను గౌరవించడం, వారి అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రత్యేకమైన సంస్కృతులను పరిరక్షించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. కొమురం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండు తదితర ఆదివాసీ పోరాట వీరులు తమ జాతి హక్కులు, జల్--జంగల్--జమీన్ పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కులను సాధించేందుకు ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. ఆదివాసీల జల్, జంగల్, జమీన్ హక్కులను కాపాడుకోవడంతో పాటు, పోడు భూములకు హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఆదివాసీ సంస్కృతి మరియు సంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య నాయకపోడ్, రాష్ట్ర నాయకులు పాలెం యాదగిరి, జిల్లా నాయకులు మొసలి కనకయ్య, ఎర్ర దనుంజయ్, గుర్రం రామారావు, బద్ది రమేష్, పొలం తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాకతీయ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ

**చిట్యాల, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ముందస్తుగా శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు బోనాలతో సాంప్రదాయంగా వచ్చి సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మొహమ్మద్ హాఫీజ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక అయినా బోనాల పండుగను రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుం టారని తెలిపారు. పండుగలు అనేటివి మన సంస్కృతిని సాంప్రదాయాలను తెలియజేస్తాయి అందుకనే విద్యార్థులకు విద్యార్థి దశలోనే సమాజం గురించి సాంప్రదాయాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో అన్ని పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిహీన అజ్మీ ఉపాధ్యాయులు రమాదేవి శ్యామల విజేత అనూష నవనీత రవళి విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఎస్‌వివి హైస్కూల్‌లో భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

## పోతురాజు వేషాలతో కట్టిపడేసిన చిన్నారులు

**కేసముద్రం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఆషాఢ బోనాల పండుగను కేసముద్రం పట్టణంలోని ఎస్.వి.వి. హైస్కూల్ ఆవరణలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి తరగతి గదుల వరకు రంగురంగుల తోరణాలు, మామిడి తోరణాలు, పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి వైదిక పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజలు చేశారు. బోనాల కుండలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, పండ్లతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## పోతురాజు వేషాలతో సందడి

ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా చిన్నారులు పోతురాజు వేషధారణ చేసి అందరినీ అలరించారు. ఒంటికి పసుపు రాసి, నుదుట బొట్టు, మెడలో రుద్రాక్ష, పూసల మాలలు, నడుముకు కాషాయ వస్త్రం ధరించి, చేతిలో గంటతో పోతురాజు వేషంలో చిన్నారులు వేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఒక చిన్నారి నాలుక బయటపెట్టి చేసిన పోతురాజు వేషం చూపరుల నుండి ప్రత్యేక అభినందనలు అందుకుంది.

## సాంప్రదాయమే మన గుర్తింపు

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగులపాటి ఉమాకర్. మాట్లాడుతూ, "బోనాలు తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన సాంప్రదాయాలపై గౌరవం పెరుగుతుంది. చదువుతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్. రాజేష్ . కుమారస్వామి. రచన మౌనిక. శ్రావణి. వెంకటరెడ్డి తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరలో విచ్చేసిన వారందరికీ అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.






# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాల

## రెండవ శనివారం సెలవు పాటించకుండా తరగతులు




**గూడూరు, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ గూడూరు మండలంలోని ఒక ప్రైవేట్ పాఠశాల రెండవ శనివారం కూడా తరగతులు నిర్వహిస్తోందని ఆరోపణలు వచ్చాయి. గోవిందాపురం గ్రామంలో ఉన్న గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ రెండవ శనివారం అయినప్పటికీ యథావిధిగా పాఠశాలను నిర్వహించింది. పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులతో రోడ్డుపై తిరుగుతున్న దృశ్యాలు కనిపించాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి నెల రెండవ శనివారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విశ్రాంతి ఇచ్చే ఉద్దేశంతో ఈ నిబంధనను అమలు చేస్తున్నారు. అయినప్పటికీ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు, సిలబస్ పేరుతో సెలవు రోజున కూడా బడులు నడుపుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# శ్రీ సీతారామ జానపద కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గణపురం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** శ్రీ సీతారామ జానపద సకల కళల కళాకారుల సంక్షేమ సంఘం మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పోల్సాని దేవేందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా బటిక స్వామి కురుమ, ఉపాధ్యక్షుడిగా గందె ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా బండారి శంకర్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆకుల సుభాష్, సింగం రాజావీరు, తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, మొగిలి గౌడ్, మోట పోతుల రాజన్న గౌడ్, వీణవంక సదానందం, బొద్దుల మొగిలయ్య, ఉయ్యాల బిక్షపతి గౌడ్, పాండవుల భద్రయ్య, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్ సికిందర్



**గోవిందరావుపేట, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసరకు చెందిన ఆటో డ్రైవర్ సికిందర్ వృత్తిరీత్యా ఆటో వేసుకొని 163 వ జాతీయ రహదారిపై వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులకు సంబంధించిన 4,500 రోడ్డుపై పడిఏయాయి. డబ్బులను చూసిన సికిందర్ తీసుకొని ఎవరు ఏ , డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఏ అవసరం గురించి డబ్బులు తీసుకెళ్తుంటే పడిపోయాయని మానవత్వంతో సికిందర్ ప సర ఎస్ఐ తాజొద్దీన్ దొరికిన డబ్బులు అందజేసి సికిందర్ మానవత్వాన్ని చాటుకున్నారు.

# రామనామ స్మరణతో మార్మోగిన బుద్ధారం

## వైభవంగా శ్రీరామ హృదయం కలశ శోభాయాత్ర

**గణపురం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** రామనామ స్మరణతో బుద్ధారం గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో శ్రీరామ హృదయం కార్యక్రమంలో భాగంగా కలశ శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు. టీటీడీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, జయశంకర్ జిల్లా బాధ్యులు రాఘవేంద్రరాజు స్వామి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శేషం శేషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కలశంతో నగర సంకీర్తన ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలశ శోభాయాత్ర సందర్భంగా గ్రామ పురవీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. మహిళలు, భక్తులు మంగళహారతులతో కలశానికి స్వాగతం పలికారు. పూలు, పండ్లు, కొబ్బరికాయలతో మహాకలశాన్ని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం ఆలయంలో ప్రత్యేక హారతి, నివేదన కార్యక్రమాలను నిర్వహించి కలశ శోభాయాత్రకు ముగింపు పలికారు. శ్రీరామ హృదయం కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావం పెంపొందించడంతో పాటు రామనామ స్మరణను విస్తృతంగా ప్రచారం చేయడమే లక్ష్యమని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపసర్పంచ్ మారవేణి ఐలయ్య, మార్కెట్ కమిటి సభ్యులు వంగపల్లి భాస్కర్, ఒద్దుల రామదాసు, పాండవుల భద్రయ్య, గందే ప్రకాష్, సింగం రాజవీరు, గ్రామస్తులు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన పునుగుపిల్లి



**శాయంపేట, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ఇటీవల అరుదుగా కనిపించే జీవి పునుగుపిల్లి గాయాల పాలైంది. ఈ క్రమంలో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాలకు తరలించారు. జిల్లా పశువైద్యశాలలో డిప్యూటీ రేంజర్ వై కోటేశ్వర్ రావు సమక్షంలో జిల్లా పశువైద్యుడు బి.వంశీ వైద్యం అందించే క్రమంలో పునుగు పిల్లి తుదిశ్వాస విడిచింది.ప్రమాధానికి గల కారణాలను ఎక్స్ రే, స్కానింగ్ ద్వార పరిశీలించగ ఏదో వాహనం, దానిపై నుండి వెళ్లిందని, వెన్నెముక తుంటిబాగం,కిడ్నీలు,లివర్ అన్ని తీవ్రంగ దెబ్బతిన్నాయని, జిల్లా పశు వైద్యుడు వంశీ అటవిశాఖ డిప్యూటీ రేంజర్ వై.కోటేశ్వర్ రావుకు వివరిం చారు. తదనంతరం అటవిశాఖ అధికారి పంచనామ చేసి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు మారపెల్లి సునీల్ సమక్షంలో పునుగు పిల్లిని సమాది చేశారు.ఈ సంధర్బంగ డిప్యూటీ రేంజర్ వై.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ పునుగు పిల్లి అరుదైన జంతువని,వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణులను రక్షించడం ప్రజల ప్రాథమికవిధి అని, వాటికి ఏలాంటి హాని తలపెట్టకూడదన్నారు. వాహనాలను నడిపే క్రమంలో వన్యప్రాణులు ప్రమాదానికి గురికాకుండ చూడాలని, ఏమైతదిలే అని ప్రమాదం చేసి వెళ్లిపోతే చూస్తూ ఊరుకునేదిలేదన్నారు. వాహనాన్ని గుర్తించి సీజ్ చేసి, కేసులు నమోదుచేసి జైలుకు పంపడం జరుగుతుందని డిప్యూటీ రేంజర్ వై.కోటేశ్వర్ రావు హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా ఐలయ్య మాదిగ



**చిట్యాల, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు చిట్యాల మండలంలో గ్రామ కమిటీ లు నిర్మించాలని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీలకు ప్రతి గ్రామములో ఉన్నటువంటి దళిత మేధావులు ఉద్యోగస్తులు అందరూ ఎమ్మార్పీఎస్ లో భాగ్య స్వాములు అవ్వాలని గ్రామ కమిటీలకు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని జూకల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని చిట్యాల మండల ఎంఆర్పీఎస్ ఇన్చార్జి బొల్లి బాబు మాదిగ కో ఇన్చార్జీలు నేరెళ్ల ఓదేలు మాదిగ దొడ్డే శంకర్ మాదిగల ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మొలుగూరి ఐలయ్య ఉపాధ్యక్షులుగా . గుర్రం భద్రయ్య మొలుగూరి రాజు ప్రధాన కార్యదర్శిగా కొమ్ము గోపాలకృష్ణ సంయుక్త కార్యదర్శిగా మొలుగూరి సదానందం మేకల రామస్వామి, కార్యదర్శిగా మొలుగూరి రాజు మేకల రామస్వామి కోశాధికారిగా ఎం రాజు ఎన్నికయ్యారు. యువసేన గ్రామ కమిటీని కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా మేకల రాజేష్ రవితేజ చరణ్ ప్రధాన కార్యదర్శిగా చక్రి అభిరామ్ రవి, కార్యదర్శిగా బండారిభద్రయ్య. శివకుమార్ కృష్ణ రామస్వామని ఎన్నుకున్నారు.

# "మారనున్న గణపురం రూపురేఖలు"

## మండల కేంద్రం అభివృద్ధికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కార్యాచరణ

**గణపురం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రం అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో ఆరు ఆలయాల నిర్మాణానికి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గుత్తేదారు దుగ్యాల దేవేందర్ రావుతో ఒప్పందం కుదిర్చుకున్నారు. గ్రామ ప్రముఖులు, ఆయా కుల సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. గణపసముద్రం అనకట్టపై శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం, గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం, ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయం, గొల్లకురుమల ఆరాధ్య దైవమైన బీరన్న ఆలయం, రజక కులస్తుల ఆరాధ్య దైవమైన మడేలయ్య ఆలయ నిర్మాణాలను చేపట్టనున్నారు. నిర్ణయించిన గడువు ప్రకారం 2027 జనవరి 5లోపు గర్భగుడుల నిర్మాణాలను పూర్తి చేసి గ్రామస్తులు, ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించుకునేందుకు అందుబాటులోకి తీసుకురావాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మరోవైపు మండల కేంద్రం రూపురేఖలు మార్చేలా రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. గెస్ట్‌హౌస్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు 30 సీట్ల రహదారి, ఎన్టీఆర్ విగ్రహం నుంచి ధర్మారావుపేట



రోడ్డు వరకు 50 ఫీట్ల రహదారి, ప్రధాన చౌరస్తాను గతంలో నిర్ణయించిన విధంగా 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచించినట్లు తెలిసింది. దీంతో మండల కేంద్రం మరింత ఆకర్షణీయంగా మారనుంది. గతంలో వెల్తుర్లపల్లి గ్రామ శివారులోని మోరంచవాగు ఉప్పొంగిన సమయంలో వాగు అవతలి గ్రామాల ప్రజలకు గణపురం మండల కేంద్రంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయేవి. గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకొని చెరువు, రెండు వంతెనల నిర్మాణాలను పూర్తి చేయడంతో మోరంచవాగు ఉధృతి సమస్యకు పరిష్కారం లభించింది. అదేవిధంగా వెల్తుర్లపల్లి క్రాస్ నుంచి గుర్రంపేట వరకు నూతన రహదారి నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయి. ఆలయాల నిర్మాణంతో పాటు రహదారులు, వంతెనలు, సెంట్రల్ లైటింగ్ పనులు సకాలంలో పూర్తయితే గణపురం మండల కేంద్రానికి పూర్వ వైభవం రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిసర గ్రామాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు పెరగడంతో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా ఊపందుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శ్రీ గోవర్ధన దుర్వాస వేణుగోపాల చార్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, వివిధ కుల సంఘాల నాయకులు బత్తిని శివ శంకర్ గౌడ్, దుగ్యాల నారాయణ రావు, మార్క మొగిలి, బూర రాజగోపాల్, బటికే స్వామి, పసునూటి వెంకన్న, వైనాల వెంకటేశ్వర్లు, బండారి శంకర్, చిలుమోజు భాస్కర్, ల్యాదల్ల యాదగిరి, గుర్రం తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పనితీరుపై ప్రజల అసంతృప్తి



**చిట్యాల, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** స్థానిక భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలను చిట్యాల మండల కరెంటు అధికారులు బేఖాతరు చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో కరెంట్ అధికారుల పనితీరుపై ప్రజలు అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు చెప్పిన ఆదేశాలను వినకుండా కరెంట్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని ప్రజాప్రతినిధులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈనెల 5న చిట్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యకలాపాలపై మండల స్థాయి సమీక్ష సమావేశం ఎంపీడీవో జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంశాలవారీగా వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్ష జరుపుతున్న క్రమంలో కరెంటు సమస్యల మండలంలో కోకోల్లలుగా ఉన్నాయని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని సర్పంచులు ప్రజాప్రతినిధులు ఆరోపణలు చేసినా కూడా కరెంట్ అధికారుల తీరు మారడం లేదు. ఇండ్లలోని కరెంటు స్తంభాల వైర్లు ఇండ్ల మీద నుండి వెళుతుంటే అదేవిధంగా లూజ్ వైర్లను సరిచేయాలని అవసరమైన చోట కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మండల స్థాయి సమీక్ష సమావేశంలో కరెంటు అధికారులకు ఆదేశాలు జారీ చేసినా కూడా కరెంట్ అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో కరెంటు పోల్స్ ఇంటి ఆవరణంలో వేసిన వాటిని షిఫ్టింగ్ చేయాలంటే మీ సేవలో ఛాలాను కట్టాలని కరెంట్ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత ప్రజలు తెలుపుతున్నారు. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరెంటు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినా కూడా కరెంట్ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇండ్లపై కరెంటు వైర్లు పోవడం వలన ఆయా ఇండ్ల ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళనతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందో నని ఆందోళనతో బ్రతకాల్సి వస్తుంది. ఇలాంటి సమస్యలను ఒక్క రూపాయి కూడా లేకుండా కరెంట్ అధికారులు పరిష్కరించాలని స్వయానా ఎమ్మెల్యే చెప్పినా కూడా కరెంటు అధికారులు పట్టించుకోవడం లేదంటే ఎమ్మెల్యే ఆదేశాలను కరెంట్ అధికారులు ధిక్కరించినట్లే అవుతుందని గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరోసారి కరెంట్ అధికారులకు ఆదేశాలిచ్చి మండలంలో కరెంటు సమస్యలు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్‌సిసి యువత దేశానికే ఆదర్శమవ్వాలి!

## క్యాంపు కమాండెంట్ గ్రూప్ క్యాప్టెన్ ఆశిష్ దనాకే



**మట్టెవాడ, ఆగస్టు 08 (పీపుల్స్ డైరీ):** శుక్రవారం నుంచి ప్రారంభం అయిన ఎన్.సీసీ సమ్మిళిత వార్షిక శిక్షణా శిబిరం రెండవ రోజు శనివారం కూడా కొనసాగింది. ఈ శిబిరంలో సీఏటీసీ-వీ ఎస్.సి (ఐజిసి) క్యాంపు కమాండెంట్ గ్రూప్ క్యాప్టెన్ ఆశిష్ దనాకే ప్రసంగిస్తూ యువత క్రమశిక్షణను పెంపొందించుకుని జీవన సాఫల్యాన్ని పొందాలని, అకుంఠిత దీక్షతో జీవిత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించుటకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఆ లక్ష్యాలని సాధించి, దేశ ప్రగతికై పాటుపడాలని అభిప్రాయ పడ్డారు. ఈ శిక్షణా శిబిరంలో వివిధ బెటాలియన్లకు చెందిన 450 మంది క్యాడెట్లకు ఇచ్చే వార్షిక శిక్షణతో పాటు ఆంధ్ర - తెలంగాణలోని ఎన్.సీసీ గ్రూపుల మధ్య మైక్రోలైట్ ఫ్లయింగ్, ఏరో మోడలింగ్, స్కిట్ షూటింగ్, రేంజ్ ఫైరింగ్, టెంట్ పిచింగ్ వంటి ఈవెంట్లలో సుమారు 150 మంది క్యాడెట్ల మధ్యన పోటీ ఉంటుందని తెలియచేశారు. ఈ శిక్షణ పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్యా, యూనిట్ అడ్జుటెంట్ వారెంట్ ఆఫీసర్ ఏ.కె.త్రిపాఠీ, ఎన్సీసీ అధికారులు లెఫ్టినెంట్ ఓంకార్, చీఫ్ ఆఫీసర్స్ ఎన్.మనుజేందర్ రెడ్డి, ఎండి.ఖలీలుద్దీన్, ఫస్ట్ ఆఫీసర్స్ కె.సందీప్ కుమార్, టి.శ్రీనివాస్, సెకండ్ ఆఫీసర్ ఎం.తిరుమల్, సిటీవో బి.అనిల్ కుమార్, జిసిఐ శీతల్ రానా, వివిధ గ్రూపులనుండి వచ్చిన పిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# దేవాదుల పనులు పూర్తి చేసి లక్నవరంలోకి నీటిని విడుదల చేయాలి

## జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు తీగల ఆగి రెడ్డి



**గోవిందరావుపేట, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** దేవాదుల పైపులైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లక్నవరం సరస్సులోకి నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తీగల ఆగి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం ఆగిరెడ్డి పీపుల్స్ డైరీ తో మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడిచినా నేటికీ పనులు పూర్తి చేయలేదని నాగిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెంటనే పనులు పూర్తి చేసి లక్నవరం సరస్సులోకి పైపులైన్ పనులు చేపట్టి నీటిని మళ్లించి లక్నవరం కింద రెండు పంటలు వండడమే కాకుండా లక్నవరం పర్యాటక కేంద్రానికి వచ్చే పర్యాటకులకు ఎంతో హ ళ్లదకరంగా ఉంటుందని స్థానిక మంత్రి మాటిచ్చినప్పటికీ నేటికీ పనులు పూర్తి కాలేదని ఆయన విమర్శించారు. లక్నవరం చెరువుకు దేవాదుల నీటిని తరలించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అనేకసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు మంత్రికి సమర్పించగా వెంటనే పనులు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ నేటికీ ఆచరణలో అమలు కాలేదన్నారు. ప్రస్తుత వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 20 నుంచి 25 వేల ఎకరాల సాగు అవసరాలను తీర్చే లక్నవరం సరస్సు గోవిందరావుపేట మండల రైతులకు ఎంతో కీలకమైన సాగునీటి వనరు అన్నారు. అలాగే లక్నవరం చెరువు ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందడంతో పాటు, మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర సమయంలో జాతరకు వచ్చే భక్తులకు నీరు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ నేపథ్యంలో లక్నవరం చెరువుకు దేవాదుల నీటిని అందించడం అత్యంత అవసరమని తెలియజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పైపులైన్ ద్వారా లక్నవరం సరస్సు రిజర్వాయర్ ఏర్పాటు చేసినట్లయితే ఎంతో ప్రాముఖ్య సంతరించుకుంటుందని అన్నారు, సత్వరమే స్థానిక మంత్రి పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆదిరెడ్డి కోరారు,

# అమెరికాలోని హూవర్ డ్యామ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** అమెరికాలోని మేరీ ల్యాండ్ రాష్ట్రం బాల్టిమేరులో జరిగిన 19వ ఆట మహాసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.?నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా నెవాడా , అరిజోనా రాష్ట్రాల సరిహద్దుల్లోని కొలరాడో నదిపై నిర్మించిన ప్రపంచ ప్రసిద్ధ 'హూవర్ డ్యామ్' జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన డ్యామ్ ప్రాంగణాన్ని పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న సాంకేతిక నిపుణులు , ఇంజనీరింగ్ అధికారులను కలసి ప్రాజెక్ట్ విశేషాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, నీటి నిల్వ నిర్వహణ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.

# కారుణ్య జ్యోతి హైస్కూల్లో వైభవంగా బోనాల వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** మన తెలంగాణ విశిష్ట సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలను కారుణ్య జ్యోతి హైస్కూల్లో అత్యంత కోలాహలంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ మరియా దాస్ చౌదరి, ప్రిన్సిపాల్ ఉషారాణి మరియు వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులను రెడ్, ఎల్లో, గ్రీన్, బ్లూ అనే 4 హౌస్లుగా విభజించి వినూత్నంగా 'గ్రూప్ వైజ్ బోనాల యాక్టివిటీస్' నిర్వహించారు.సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు వేప ఆకులు, పసుపు-కుంకుమలతో అలంకరించిన బోనాలను శిరస్సుపై ధరించి నృత్యాలు చేశారు. పోతురాజుల వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం ఈ గ్రూప్ పోటీలను స్కూల్ కేబినెట్ కమిటీ సభ్యులు నిశితంగా పరిశీలించి, ఉత్తమ ప్రదర్శన చేసిన హౌస్లకు మార్కులు కేటాయించారు. ఈ వేడుకల్లో సాధించిన మార్కులను ప్రస్తుత విద్యాసంవత్సరం "ఓవరాల్ ఛాంపియన్షిప్" స్కోర్కు జోడించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుల మతాలు ఎరుగని వ్యక్తి



**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల కాలంలో మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుల మతాలకు పార్టీలకు అతీతమైనటువంటి వారని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శనివారం నర్సంపేట నియోజక వర్గంలోని నల్లబెల్లి మండలంలో పెద్ద సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఆయన చిత్రపటం వద్ద మీజూరా బాధ్యులు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నను ఓదార్చారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే రాజకీయ నేత అరుదుగా ఉంటారని అలాంటి వాడే పెద్ద సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గంలోని సొంత మండలం అయిన నల్లబెల్లి తో పాటు దుగ్గొండి ఖానాపురం నెక్కొండ ఇలా ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి కుటుంబ సభ్యుడిగా భావించే నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము ముదిరాజ్, సిరబోయిన సారంగ పాణి, పిట్టల రాజు,పంతంగి భాస్కర్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు గూబ రాజు, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు శానబోయిన రాజకుమార్,జిల్లా నాయకులు తూటి శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్, రాజు, పెండ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది లేని లోటు రాష్ట్రానికే తీరని లోటు



**వరంగల్, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటని తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు (నవత వెంకన్న) తెలిపారు. ఇటీవల పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో మరణించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లిలో గల పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి నవత వెంకన్న చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవత వెంకన్న మాట్లాడారు. ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తన దైన శైలిలో ఓరుగల్లు జిల్లాలో ఉద్యమాన్ని ఉధృతం చేసి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని అయన చేసిన సేవలను ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు..

## రంగాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ



**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో టీఆర్ఎస్ (బిఆర్ఎస్) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జెట్టి వేణు నేతృత్వంలో గ్రామంలోని అన్ని వీధుల గుండా ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజక వర్గానికి అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గ్రామస్థులు, నాయకులు స్మరించుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు జెట్టి వేణు మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం నర్సంపేట నియోజకవర్గానికే కాకుండా వరంగల్ జిల్లా మొత్తానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కస్తూరోజు రామ్మూర్తి, మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్, తెలంగాణ దళిత విద్యావం తుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నాయకులు బట్టు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలెపు రవీందర్ రావు, ఊటుకూరి రవీందర్‌రెడ్డి, మూర్తనపల్లి రవీందర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్షాల ఆందోళన



**రైతు, కార్మిక, యువత పాల్గొనాలని పిలుపు**

**కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆగస్టు 11న తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి**

**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** గతంలో యూపీఏ ప్రభుత్వంపై రకరకాల ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం, ఈ 12 ఏళ్ల పాలనలో ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి విమర్శించారు.నల్లబెల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ అధ్యక్షతన సిపిఐ, సిపిఎం, ఎమ్సిపిఐ (యు) వామపక్ష పార్టీల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా నిరసించారు.నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరిచారని మండిపడ్డారు.రైతు వ్యతిరేక చట్టాలపై క్షమాపణ చెప్పినా, నేటికీ రైతు ఉత్పత్తులకు 100 శాతం కొనుగోలు గ్యారంటీ ఇవ్వడం లేదని ఆరోపించారు. 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీలపై నైతిక బాధ్యత వహించ కుండా, 'జెన్ జీ' ఉద్యమాన్ని అణచివేసే కుట్రలు చేస్తూ విద్యా రంగాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారన్నారు. ఖాళీగా ఉన్న 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో నడుపుతూ, దేశ ప్రజలపై 155 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని విమర్శించారు. బాలాకోట్, పహల్గాం ఘటనలు దేశ భద్రతలో వైఫల్యానికి నిదర్శనమని, దేశ సార్వభౌమాధికారాన్ని, రైతాంగ ప్రయోజనాల ను అమెరికా ట్రేడ్ డీల్ ద్వారా తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఆగస్టు 11న మండల రెవెన్యూ (తహసిల్దార్) కార్యాలయాల ఎదుట జరిగే ఆందోళనలో ప్రజ లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మామిండ్ల పెద్ద ఐలయ్య, కనకం సాల్మన్, కొనుకటి రమేష్, నూటెంకి మొగిలి, సిపిఎం నాయకులు హన్మకొండ సంజీవ, మేరగుర్తు సారయ్య; ఎమ్సిపిఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు

పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 9 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 150


# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు భారీ ఏర్పాట్లు

## ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 9 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఆగస్టు 9న ఉదయం 8 గంటలకు గోవింద్ సెంటర్ నుంచి ఆదివాసీ వాయిద్య కళాకారులు, సంప్రదాయ కొమ్ము డ్యాన్స్ బృందాల ప్రదర్శనలతో భారీ ర్యాలీ ప్రారంభం కానుంది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వివిధ కళారూపాలతో ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగనుంది. అనంతరం ఉదయం 9 గంటలకు ఇల్లందు కొత్త బస్టాండ్‌లోని ఆదివాసీల ఆరాధ్య నాయకుడు కొమరం భీం విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. అక్కడి నుంచి ర్యాలీ సింగరేణి క్యాంపు కార్యాలయానికి చేరుకోగా, అక్కడ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభలో ఆదివాసీల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించనున్నారు. ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

### సభను విజయవంతం చేయాలి

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆదివాసీ సోదరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఇల్లందు పట్టణంలోని ఎమ్మెల్యే సింగరేణి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మూతి కృష్ణ, ఆర్.ఎం. కిరణ్, పూణెం సురేందర్, పాయం స్వాతి, పాయం కృష్ణ ప్రసాద్, కల్తీ పద్మ తదితరులు పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమం

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపు



**మణుగూరు, ఆగస్టు 8, (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం, జీవనాధారాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మాట్లాడుతుతూ, ఆదివాసీ సమాజం దేశ సంస్కృతి, ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. తరతరాలుగా అడవులు, భూములను ఆధారంగా చేసు కుని జీవిస్తున్న ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సంపూర్ణంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ భూముల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, పోడు భూముల సమస్యల పరిష్కారం, గ్రామసభల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని పాల్వంచ దుర్గ అన్నారు. ఆదివాసీ యువతకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల జీవనాధారాలకు, అస్తిత్వానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టకుండా వారి అభిప్రాయాలను గౌరవించాలని కోరారు. "జల్--జంగల్--జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడటమే నిజమైన అభివృద్ధి" అని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యంగా ముందుకు సాగాలని, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపునిచ్చారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించిన అన్నారెడ్డి

**మొగుళ్లపల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల మరణించగా నల్లబెల్లి మండల కేంద్రంలోని నివాసంలో. పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు,తోపాటు మొగుళ్లపల్లి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి, చిట్యాల ఏఎంసి మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, శనివారం నివాళులు అర్పించారు. అనంతరం మొగుళ్ళపల్లి బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు, చదువు అన్నా రెడ్డి మాట్లాడుతూ. పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో. పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని. మలిదశ ఉద్యమకారుడిగా ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల్లో ఉంటూ. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని స్వరాష్ట్ర సాధనలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలు ప్రజాసేవ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆయన వెంట మొగులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పెండ్యాల బాబు ముదిరాజ్ మృతికి మెపా సంతాపం

## వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్



**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ముదిరాజ్ బిడ్డలకు మెపా వీజూరా అండగా ఉంటుందని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.శనివారం వరంగల్ జిల్లా,నల్లబెల్లి మండలం దస్తగిరి పల్లె లో పెండ్యాల బాబు ముదిరాజ్ 3 వ రోజు దిన కర్మ జరిగింది.ఈ సందర్భంగా హాజరైన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డలకు మెపా ఎల్లవేళల అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులనుఓదార్చారు.ప్రభుత్వం ఇలాంటి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్,సిరబోయిన సారంగపాణి,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము, నల్లబేల్లి మండల అధ్యక్షులు గూబ రాజు,పెండ్యాల రాజు, పెండ్యాల మహేందర్, పెండ్యాల సమ్మాలు, పెండ్యాల రమేష్, పెండ్యాల చిన్నబాబు, పెండ్యాల శ్రీనివాస్,పెండ్యాల నరసింహా రాములు,పుట్టపాక బిక్షపతి లు పాల్గొన్నారు.

# సమగ్ర సాగునీటి ప్రణాళికను ప్రకటించాలి

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాగునీటి లభ్యత, వినియోగం, నీటి విడుదలపై రైతులకు ప్రభుత్వం స్పష్టమైన అవగాహన కల్పించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో పంటల సాగుకు అవసరమైన నీటి లభ్యతపై స్పష్టత ఇవ్వడంతో పాటు, రైతులు ముందస్తుగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకునేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతంలో హెచ్చుతగ్గుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సాగర్, గోదావరి, మున్నేరు, వైరా, పాలేరు, కిన్నెరసాని తదితర జల వనరుల్లో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేసి, ఆయకట్టు రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని కోరారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో ప్రస్తుతం ఎంత మేరకు నీటి నిల్వలు ఉన్నాయి, ఎప్పుడు నీటిని విడుదల చేస్తారు, ఏ ప్రాంతాలకు ఎంత మేరకు నీరు అందుబాటులో ఉంటుంది అనే వివరాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించి అధికారికంగా ప్రకటించాలని అన్నారు. నీటి విడుదలకు సంబంధించి ముందస్తు షెడ్యూల్‌ను ప్రకటిస్తే రైతులు పంటల ఎంపిక, సాగు సమయం, నీటి వినియోగంపై సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, నీటి లభ్యతపై ఎలాంటి అనిశ్చితి లేకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడితే రైతులు నష్టపోకుండా పంటల సాగును ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# కష్టకాలంలో అండగా నిలిచిన దాతలు..

**ఏన్కూరు, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం ఆరికాయలపాడు గ్రామానికి చెందిన రైతు బిడ్డ ఏలుగోటి నరేందర్ రెడ్డి అకాల మరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. నరేందర్ రెడ్డి పిల్లల విద్యాభ్యాసం కొనసాగేందుకు సహాయం అందించాలనే ఉద్దేశంతో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి విరాళాల సేకరణకు పిలుపునిచ్చారు. ఆయన పిలుపుతో స్పందించిన 55 మంది దాతలు కలిసి రూ.50 వేల విద్యా సహాయ నిధిని సమకూర్చారు. సేకరించిన మొత్తాన్ని శనివారం ఆరికాయలపాడులో నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించిన దాతల సహృదయతను గ్రామస్థులు అభినందించారు. నరేందర్ రెడ్డి లేని లోటును ఎవరూ తీర్చలేరని, అయితే ఆయన పిల్లల చదువు కొనసాగేందుకు సమాజం అండగా నిలవడం



అభినందనీయమని పేర్కొన్నారు. విద్యా సహాయ నిధికి సహకరించిన 55 మంది దాతలకు నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్నాటి వేణు, బట్టు హనుమంత్ రెడ్డి, కరాటే మద్ది సత్యనారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా 'ప్రీ-బోనాలు' వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకొని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో 'ప్రీ-బోనాలు' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగబోయిన రవి మాట్లాడుతూ... విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అందంగా అలంకరించి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ కవితా-బిక్షపతి మాట్లాడుతూ... బోనాలు తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, భక్తిని, సంప్రదాయాలను మరియు జానపద కళలను ప్రతిబింబించే ముఖ్యమైన పండగ అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో చైర్మన్ నాగబోయిన రవి, డైరెక్టర్ కవితా-బిక్షపతి, ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వర్గీయ కృష్ణారావు రాసిన పుస్తకావిష్కరణ

## ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యులు ఒద్దిరాజు కృష్ణారావు ప్రముఖ రచయిత,వైద్యులు. ఇనుగుర్తికి చెందిన ఒ.వీ.నరసింహారావు,రంగనాయకమ్మ దంపతుల కుమారైన కృష్ణారావు పలు సినిమాల నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారు, రచయిత, వైద్యులు,ఆయన 1995లో పరమ పదించారు. ఆయన రాసిన "మిస్ అండ్ మిస్టర్"(వినోద,శృంగార,హాస్యభరిత) పుస్తకావిష్కరణ కార్యక్రమం శనివారం హైదరాబాద్ నార్సింగి-మంచిరేవుల 10 విల్లాస్ లోని నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి కృష్ణారావుతో తనకున్న సాన్నిహిత్యాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్రతో కలిసి డాక్టర్ సీ.ఎల్. నర్సింహారావు, సుభాష్ చంద్ర, రమేష్, శిరీష్ రెడ్డి,సీతారాం చందర్ రావు, ఉమాశంకర్ రావు, శ్రీనివాసరావు, వేణుగోపాల్ రావు, అనిల్ కుమార్, సతీష్, కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును కృష్ణారావు కుటుంబ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, అంతకుముందు జరిగిన దీపారాధన, పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# వాగుల నీరే ఈ వార్డుల ప్రజలకు మంచినీరు!

**రెండు నెలలుగా ఫిల్టర్ చేయని నీటి సరఫరా..**

**ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా పట్టించుకోని అధికారుల**

**తక్షణమే శుద్ధి చేసిన నీరు సరఫరా చేయాలి: సీపీఎం**

**లేకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**సీపీఎం నేతల హెచ్చరిక**

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 8 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 19, 20, 21, 22, 23, 24వ వార్డుల ప్రజలకు గత రెండు నెలలుగా ఫిల్టర్ చేయని నీటిని సరఫరా చేస్తూ పాలకపక్షం, మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఏ. నబీ ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. ఆయా వార్డుల్లో



ప్రజలకు సరఫరా చేస్తున్న నీటిని ఫిల్టర్ చేయకుండా అందిస్తుండటంతో ప్రజలు అదే నీటిని తాగునీటిగా, ఇతర అవసరాలకు వినియోగించుకోవాల్సి వస్తోందన్నారు. దీంతో అనేక మంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### హాస్టల్ విద్యార్థులపై తీవ్ర ప్రభావం

ఈ వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బాలబాలికల హాస్టళు ఉన్నాయని, కలుషిత నీటి కారణంగా విద్యార్థులు చర్మవ్యాధులు, డయేరియా వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. అనారోగ్యానికి గురైన పలువురు విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ కూడా నిర్వహించడం లేదని, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే స్థానిక ప్రజలు, హాస్టల్ విద్యార్థులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com